RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 02, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, సోమవారం - 07 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

## వక్ఫ్ సవరణల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర



ఈ బిల్లుకు లోక్‌సభలో 288 మంది అనుకూలం తెలుపగా, 232 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు ఇక రాజ్యసభలో 128 మంది మద్దతు తెలుపగా, 95 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు ఇరు సభల్లో చర్చల సందర్భంగా కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు

2లో

## భవిష్యత్తులో యూఎస్-యూరప్‌ల మధ్య సుంకాలు ఉండవు..! మస్క్ కీలక వ్యాఖ్యలు



ట్రంప్, మస్క్‌లకు వ్యతిరేకంగా 'హ్యాండ్సాఫ్'

భవిష్యత్తులో యూఎస్- యూరప్ దేశాల మధ్య జీరో సుంకాలు చూడాలి

ట్రంప్ ఇటలీతో సహా ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలకు 20 శాతం టారిఫ్ లు ప్రకటించారు

## శ్రీలంక నుంచి తిరిగొస్తుండగా రామసేతు దర్శన భాగ్యం కలిగింది: ప్రధాని మోదీ



2లో

- శ్రీలంకలో ముగిసిన ప్రధాని మోదీ పర్యటన
- ప్రత్యేక విమానంలో భారత్ కు తిరిగి రాక
- శ్రీరాముడు మనందరినీ ఐక్యం చేసే శక్తి అంటూ మోదీ ట్వీట్

## 'పాలమూరు' తొలి విడత పనులు పూర్తి చేయాలి

- డిసెంబర్‌లోగా 50 టీఎంసీల నిల్వ!

## భద్రాచలంలో కమనీయంగా
# సీతారాముల కల్యాణం...

### పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

- సతీసమేతంగా భద్రాద్రికి తరలివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- రామ నామ స్మరణతో మార్మోగిన భద్రాద్రి
- వైభవంగా సీతారాముల కల్యాణం
- తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు



భద్రాచలం: శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేలాది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరై సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. కాగా, భద్రాచలంలోని మిగతా..2లో



## బదిలీల ఫైలుపై సీఎం సంతకం!

పూర్వ స్థానాలకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు

అసెంబ్లీ ఎన్నికలకు ముందు వీరి బదిలీలు



హైదరాబాద్: రాష్ట్రంలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు బదిలీ అయిన తహసీల్దార్లు, ఎంపీడీవోలను తిరిగి పూర్వ స్థానాలకు పంపే ఫైలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2023 ఆగస్టులో రాష్ట్రవ్యాప్తంగా సొంత జిల్లాల్లో, ఒకే జిల్లాలో 3 ఏళ్ల సర్వీసు పూర్తయిన తహసీల్దార్లను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. అయితే ఎన్నికల తర్వాత తిరిగి మిగతా..2లో










# వక్ఫ్ సవరణల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర

ఢిల్లీ: వక్ఫ్ సవరణల బిల్లు- 2025 కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు.. శనివారం నుంచి చట్టంగా అమల్లోకి వచ్చింది. ఇటీవలే ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. బుధ, గురువారాల్లో లోక్‌సభ, రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. రెండు సభల్లో దాదాపు చెరో 12 గంటల చొప్పున బిల్లుపై చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్షాలు బిల్లుపై సమగ్రంగా చర్చ జరిపాయి. ఈ బిల్లుకు లోక్‌సభలో 288 మంది అనుకూలం తెలుపగా, 232 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఇక రాజ్యసభలో 128 మంది మద్దతు తెలుపగా, 95 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. రెండు సభల్లోనూ ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. ఇరు సభల్లో చర్చల సందర్భంగా కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు చేశారు. బిల్లు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ బిల్లు తేకపోయి ఉంటే.. రాబోయే కాలంలో పార్లమెంట్ భవనం ఉన్న స్థలం కూడా వక్ఫ్‌దేనని పేర్కొనే ప్రమాదం ఉండేదని వెల్లడించారు. ఈ బిల్లుతో పేద, మహిళా ముస్లింలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భవిష్యత్తులో యూఎస్-యూరప్‌ల మధ్య సుంకాలు ఉండవు..! మస్క్ కీలక వ్యాఖ్యలు

ఇంటర్నెట్‌డెస్క్: చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ట్రంప్ ఏర్పాటు చేసిన 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ' (డోజ్) శాఖ సారథి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో యూఎస్- యూరప్ దేశాల మధ్య జీరో సుంకాలు చూడాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇటలీ లీగ్ నాయకుడు మాటియో సాల్విని ఇంటర్వ్యూలో మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ట్రంప్, మస్క్‌లకు వ్యతిరేకంగా 'హ్యాండ్సాఫ్'

'అమెరికా- యూరప్ దేశాల మధ్య భవిష్యత్తులో చాలా సన్నిహితమైన, బలమైన భాగస్వామ్యం ఏర్పడుతుంది. దీంతో ఇరుదేశాల మధ్య ఎలాంటి సుంకాలు ఉండవని ఆశిస్తున్నా' అని మస్క్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ఇటలీతో సహా ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలకు 20 శాతం టారిఫ్ లు ప్రకటించారు. ఈ సుంకాలపై ఇటలీ ప్రధాని జార్జియా మెలోని స్పందిస్తూ.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటామని ఇప్పటికే తెలిపారు. అమెరికా ప్రభుత్వంతో సుంకాలపై చర్చలు కోరుకుంటున్నట్లు ఆ దేశ ఆర్థిక మంత్రి జియాన్ కార్లో గియోర్గెట్టి తెలిపారు. ప్రతీకార సుంకం విధంచబోమన్నారు. ఇక, మస్క్, మెలోనీల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. ఇటీవల మస్క్ తమ దేశ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటున్నారని నార్వే, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాధినేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే, వీటిని మెలోని ఖండిస్తూ.. మస్క్‌కు మద్దతుగా నిలిచారు. మస్క్ లెఫ్ట్ వింగ్ కాకపోవడం వల్లే ఆ దేశాలన్నీ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయన్నారు.

## శ్రీలంక నుంచి తిరిగొస్తుండగా రామసేతు దర్శన భాగ్యం కలిగింది: ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ శ్రీలంక పర్యటన ముగించుకుని, తమిళనాడు వచ్చి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీలంక నుంచి ప్రత్యేక విమానంలో భారత్ చేరుకున్న ఆయన ఓ వీడియో పంచుకున్నారు. విమానంలో వస్తూ సముద్రంలోని రామసేతును చూశానని వెల్లడించారు. కొద్దిసేపటి క్రితం శ్రీలంక నుంచి తిరిగి వస్తుండగా... రామసేతు దర్శనం చేసుకునే అదృష్టం కలిగిందని తెలిపారు. దైవికంగా, యాదృచ్ఛికంగా... అయోధ్యలో బాలరాముడికి సూర్య తిలకం జరుగుతున్న సమయంలోనే ఇది చోటుచేసుకుందని వివరించారు. ఈ రెండింటి దర్శనం చేసుకునే అదృష్టం తనకు లభించిందని హర్షం వ్యక్తం చేశారు. శ్రీరాముడు మనందరినీ ఐక్యం చేసే శక్తి... ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ మనపై ఉండాలి అని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## 'పాలమూరు' తొలి విడత పనులు పూర్తి చేయాలి

హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తొలి దశను ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుని వచ్చే డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టులో భాగమైన నార్లాపూర్ (6.40టీఎంసీలు), ఏదుల (6.55 టీఎంసీలు), వట్టెం (16.7 టీఎంసీలు), కరివేన (19 టీఎంసీ లు) రిజర్వాయర్‌ల పనులు పూర్తి చేసి డిసెంబర్ నాటికి 50 టీఎంసీల కృష్ణా జలాలను నిల్వ చేసుకునేందుకు సర్వం సిద్ధం చేయా లని ఆదేశించారు. ప్యాకేజీ-3 కింద నార్లాపూర్-ఏదుల రిజర్వాయర్ల మధ్య కాల్వల పనులను తక్షణమే ప్రారంభించి అక్టోబర్‌లోగా పూర్తి చేయాలన్నారు. నీటిపారుదల శాఖపై శనివారం ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రియదర్శిని జూరాల జలాశయంలో పూడికను తొలగించి నిల్వ సామర్థ్యాన్ని 12 టీఎంసీలకు పునరుద్ధరించాలని ఆదేశించారు.

సెక్రటరీ ఇంటికి వెళ్లి సంతకం చేయించండి

సీతారామ ఎత్తిపోతల పథకం-సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్టు అంచనా వ్యయం సవరణకు పరిపాలనాపర అనుమతులతో తక్షణమే జీవో జారీ చేయండి'అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమీక్షలో ఆదేశించారు. నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జాకి ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలిపేందుకు అధికారులు ప్రయత్నించగా, ఆయన స్పందించలేదు. సెక్రటరీ ఫోన్ ఎత్తడం లేదని అధికారులు చెప్పగా.. సెక్రటరీ ఇంటికి వెళ్లి ఫైల్‌పై సంతకం చేయించి జీవో ఇవ్వాలని ఉత్తమ్ ఆదేశించినట్టు తెలిసింది. శనివారం సెలవు కావడంతో సమావేశానికి సెక్రటరీ రాలేకపోయారని సమాచారం. భద్రాచలం పర్యటనలో సీతారామ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ సమీక్ష చేసే అవకాశం ఉంది. ఇన్‌లెట్‌వైపు నుంచే బ్లాస్టింగ్:శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం ఇన్‌లెట్‌వైపు నుంచి మాత్రమే డ్రిల్లింగ్ బ్లాస్టింగ్ విధానంలో తవ్వకాలకు అనుమతిస్తామని, మన్నెవారిపల్లి (అచ్చంపేట) వద్ద ఉన్న అవుట్‌లెట్ వైపు నుంచి ఎట్టి పరిస్థితిలో అనుమతించబోమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. సొరంగాన్ని రెండు వైపుల నుంచి డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో తవ్వకాలు జరిపేందుకు అనుమతించాలని నిర్మాణ సంస్థ జయప్రకాశ్ అసోసియేట్స్ చేసిన విజ్ఞప్తిని మంత్రి తోసిపుచ్చారు. ఇన్‌లెట్ వైపు నుంచి టీబీఎంతో సొరంగంలో తవ్వకాలు జరుపుతుంటే పైకప్పుకూలి 8 మంది కూలీలు గల్లంతైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇన్‌లెట్‌వైపు నుంచే డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో తవ్వకాలకు అనుమతిస్తున్నట్టు మంత్రి స్పష్టం చేశారు.

## వాయుసేన, పౌర విమానయాన సేవలకు సిద్ధంగా ఆదిలాబాద్ విమానాశ్రయం

న్యూఢిల్లీ: ఆదిలాబాద్‌లో రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో పౌర విమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన వినతికి రాజ్‌నాథ్‌సింగ్ లేఖ ద్వారా స్పందించారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతోపాటు పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నామని రాజ్‌నాథ్‌సింగ్ కిషన్‌రెడ్డికి రాసిన లేఖలో స్పష్టం చేశారు. కొంతకాలంగా స్థానిక ప్రజలు, నాయకుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు వినియోగించుకునేలా చొరవ తీసుకోవాలని విన్నవించానని, దానికి ఆయన సానుకూలంగా స్పందించారని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయం ఏర్పాటుపై రాష్ట్రప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారు. 2021లో నాటి పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాసినప్పటికీ గత బీఆర్ఎస్ సర్కార్ నుంచి స్పందన కరువైందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఆదిలాబాద్‌లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దాన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా వివిధ కారణాలతో రక్షణశాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి.

## నీటి వాటాలపై ఏపీతో గట్టిగా తేల్చుకునేందుకు సిద్ధమైన తెలంగాణ




హైదరాబాద్: కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఏపీ తన వాటాకు మించి నీటిని వాడుకుంటుందనే ఆరోపణల నేపథ్యంలో, కృష్ణా ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చర్చలు జరిపారు. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో జరగనున్న విచారణలో తెలంగాణ తన వాదనను బలంగా వినిపించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా నీటి పంపకాల విషయంలో స్పష్టత రాకపోవడంతో, తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాపై ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యాయపరంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తన వాదనలతో ఏపీ వాదనలకు దీటుగా బదులిస్తారని తెలంగాణ ధీమాగా ఉంది.

# బదిలీల ఫైలుపై సీఎం సంతకం!

మొదటి పేజి తరువాయి



అయితే ఎన్నికల తర్వాత తిరిగి పూర్వ స్థానాలకు బదిలీ చేసేవారు. ఈసారి మాత్రం 20 నెలలైనా బదిలీలు జరగకపోవడంతో తహ సీల్దార్లు మానసిక వేదనకు గురవుతున్నారు. ఇదే సమస్యతో కామారెడ్డి జిల్లాలో ఓ తహ సీల్దారు మరణించారు. దీంతో బదిలీల అంశంపై పలు దఫాలుగా రెవెన్యూ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, టీజీవో సంఘం అధ్యక్షుడు ఏలూరి. శ్రీనివాసరావులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సంబంధిత ఫైలుపై సంతకం చేసినట్టు సమాచారం. ఎన్నికల బదిలీల్లో భాగంగా బదిలీ అయిన 26మంది డిప్యూటీ తహసీల్దార్లు కూడా పూర్వ జిల్లాలకు బదిలీకానున్నారు.

## ట్రంప్ టారిఫ్ వార్... కేంద్రమంత్రికి లేఖ రాసిన సీఎం చంద్రబాబు



అమరావతి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధానికి తెరలేపడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు మొదలయ్యాయి. ఎక్కడో ఉన్న ట్రంప్ విధించిన సుంకాల కారణంగా ఇక్కడ ఏపీలోని ఆక్వారంగం కూడా ప్రభావిత మవుతోంది. దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన నేడు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు లేఖ రాశారు. ఈ క్రమంలో ఆయన నేడు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు లేఖ రాశారు. భారత్‌పై అమెరికా 27 శాతం సుంకం విధింపు కారణంగా దేశీయ ఆక్వా రైతులు నష్టపోతున్నారని తన లేఖలో పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం విధిస్తున్న అధిక సుంకాలను తగ్గించాలని, తద్వారా ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు కల్పించాలని ఆయన ఆ లేఖలో కోరారు. అధిక టారిఫ్ ల వల్ల మన ఆర్డర్లను ఇతర దేశాలు రద్దు చేసుకుంటున్నాయని, దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేయడానికి కూడా స్థలం లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర జీడీపీలో మత్స్యరంగం ఒక ముఖ్యమైన భాగమని గుర్తు చేస్తూ, ఈ సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా ఉండాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఆక్వా రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చిన చంద్రబాబు, ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రిస్‌డిప్లామ్ ఉత్పత్తిదారును ప్రశ్నించిన సుప్రీంకోర్టు



దిల్లీ: వెన్నెముకలో కండరాలను క్రమంగా బలహీనపరచి, కదలికలతో పాటు శ్వాస ప్రక్రియకు ఇబ్బంది కలిగించే జన్యుపరమైన రుగ్మత (స్పైనల్ మస్క్యులర్ అట్రోఫి-ఎస్ఎంఏ) నివారణ ఔషధాన్ని తక్కువ ధరకే మన దేశంలో అందుబాటులో ఉంచే విషయమై సుప్రీంకోర్టు మన దేశంలో అందుబాటులో ఉంచే విషయమై సుప్రీంకోర్టు కీలక ప్రశ్న సంధించింది. పొరుగు దేశాలైన పాకిస్థాన్, చైనాలకు చౌక ధరకే సరఫరా చేయగలుగుతున్నప్పుడు భారత్‌లోనూ తక్కువ ధరకే ఔషధాన్ని అందుబాటులో ఉంచగలరా అని ఆరా తీసింది. ఈ విషయమై సమాధానం ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం...'రిస్‌డిప్లామ్' ఔషధ తయారీ సంస్థ 'హాఫ్‌మన్ లా రోష్'ను ఆదేశించింది. ఎస్ఎంఏ (గ్రూప్3) బాధితురాలు 24ఏళ్ల మహిళ తరఫున దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. పాకిస్థాన్, చైనా ప్రభుత్వాల జోక్యంతో తక్కువ ధరకే ఆ దేశాల్లో ఈ ఔషధాన్ని సంస్థ సరఫరా చేస్తోందని పిటిషనర్ తరఫు న్యాయవాది ఆనంద్ గ్రోవర్...ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. భారత ప్రభుత్వం కూడా ఔషధ సంస్థతో చర్చలు జరపాలని సూచించారు. జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్న వారు మన దేశంలోనూ అధికంగా ఉన్నారనే విషయాన్ని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. సెబా (24) అనే మహిళకు ఎస్ఎంఏ వ్యాధి చికిత్సకు గాను రూ.18లక్షల విలువైన ఔషధాలను అందించాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన కేరళ హైకోర్టు ఉత్తర్వులపై సర్వోన్నత న్యాయస్థానం ఫిబ్రవరి 24న స్టే విధించింది. ఈ నిలుపుదల ఉత్తర్వులు తదుపరి విచారణ తేదీ వరకు కొనసాగుతాయని సర్వోన్నత న్యాయస్థానం తాజాగా పేర్కొంది. ఇతర మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని పొందాలని, ధర తగ్గించాలనే అభ్యర్థనను ఔషధ తయారీ సంస్థకు పంపించాలని ధర్మాసనం సూచించింది.

## కలుషిత నీటితో పండించిన పంటల వల్ల కేన్సర్



హైదరాబాద్: తాగునీటి జలాశయాల్లో కలుస్తున్న మురుగునీటి తో ప్రజల్లో కేన్సర్ ముప్పు పెరుగుతోందని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) తాజా నివేదికలో హెచ్చ రించింది. మురికి కాలు వలు, కలుషిత చెరువుల భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) తాజా నివేదికలో హెచ్చ రించింది. మురికి కాలు వలు, కలుషిత చెరువుల సమీపంలో నివసించే వారిలో ఈ ముప్పు మరింత ఎక్కువగా ఉందని వెల్లడించింది. పారిశ్రామిక, మున్సిపల్ వ్యర్థాలతో కూడిన మురుగునీటిలో ఆర్సెనిక్, లెడ్, అల్యూమి నియం వంటి ప్రమాదకర భార లోహాలు అధిక స్థాయిల్లో ఉంటున్నాయని పేర్కొంది. మురుగునీటిలోని భార లోహాలు తాగునీటిని, వ్యవసాయానికి ఉపయోగించే నీటిని కూడా కలుషితం చేస్తున్నాయని.. ఈ నీటితో పండించిన పంటలు కూడా కేన్సర్ కారకాలుగా మారుతున్నాయని వివరించింది.

నివేదికలోని అంశాలు ఇలా..

ఐసీఎంఆర్ తాజా నివేదిక ప్రకారం చర్మ కేన్సర్, ఊపిరితిత్తుల కేన్సర్‌కు ఆర్సెనిక్ కారణం అవుతుండగా నాడీ వ్యవస్థను లెడ్ దెబ్బతీస్తూ కిడ్నీ సమస్యలను తెస్తోంది. అలాగే మూత్రపిండాలు, ఎముకలపై కాడ్మియం ప్రభావం చూపుతోంది. క్రోమియం కూడా కేన్సర్‌కు కారణమవుతోంది. అల్యూమినియం వంటి అధిక సాంద్రతగల లోహాలు కూడా శరీరంలో చేరి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తున్నట్లు పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. భారలోహాలు శరీర కణాలు, డీఎన్ఏను దెబ్బతీస్తున్నాయని.. దీనివల్ల కేన్సర్‌తోపాటు మూత్రపిండాల వైఫల్యం, నాడీ సమస్యలు, రక్తహీనత వంటి రోగాలు వస్తున్నాయని అంటున్నారు.

రాష్ట్ర జలాశయాలు కాలుష్యమయం

రాష్ట్రంలో పట్టణ వ్యర్థాలు, మురుగునీరంతా సమీపంలోని జలాశయాల్లోకే విడుదలవుతోంది. ఇప్పటికే మూసీ నది, హుస్సేన్ సాగర్ వంటి జలాశయాలు తీవ్ర కాలుష్యంతో కొట్టుమిట్టాడుతుండగా కృష్ణా, గోదావరి నదులకు కూడా ఈ బెడద తప్పడం లేదు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని లక్సెట్టిపేట, మంచిర్యాల, గోదావరిఖని, భద్రాచలం తదితర పట్టణాల నుంచి వచ్చే మురు గునీరంతా నేరుగా నదిలో కలుస్తోంది. అలాగే కరీంనగర్‌లోని మురుగునీరు ఎగువ భాగంలో గోదావరి ఉపనది మానేరులో కలుస్తుండగా దిగువన మానేరు కాలువల గుండా మళ్లీ గోదావరిలో కలుస్తోంది. మరోవైపు కృష్ణా పరీవాహక ప్రాంత పట్టణాల్లోని మురుగునీరు కూడా నదిలోకి చేరుతోంది.

# ఎన్నికలు ఏవైనా గులాబీ పార్టీదే గెలుపు



హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు పాలేవో, నీళ్లేవో స్పష్టంగా తెలిసిందని.. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో అర్థం చేసుకున్నారని బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో బీఆర్ఎసకు ఆదరణ పెరిగిందని, ఎన్నికలు ఏవైనా గులాబీ పార్టీదే గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టాలనిప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో శనివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల పార్టీ నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలన్నారు. సభకు లక్షలాదిగా జనం తరలివస్తారని.. వారికి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నల్లగొండ జిల్లాను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాను నిరంజన్‌రెడ్డి, ఖమ్మం జిల్లాను పువ్వాడ అజయ్ సమన్వయం చేసుకోవాలన్నారు. రజతోత్సవ సభ తర్వాత పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభిస్తామని, గ్రామ స్థాయి నుంచి కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. రైతుల కష్టాలపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాలు, అధికారమే పరమావధిగా పనిచేసే కాంగ్రెస్ నేతలు ప్రజల పాలిట శాపంగా మారారని మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పుబట్టారు. అధికారం చేతిలో ఉందని నోటికొచ్చినట్లు మాట్లాడి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే.. అటు న్యాయస్థానాలు, ఇటు సభ్య సమాజం తిప్పికొడుతుందన్నారు. హెచ్‌సీయూ ఉదంతాన్ని ప్రభుత్వం గుణపాఠంగా తీసుకోవాలని హితవు పలికారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల రెండో జాబితాకు సిద్ధం



హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా రేవంత్ సర్కార్ దృష్టిసారించింది. ఈ క్రమంలో ఇప్పటికే గ్రామాల వారిగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా రేవంత్ సర్కార్ దృష్టిసారించింది. ఈ క్రమంలో ఇప్పటికే గ్రామాల వారిగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 72వేల మంది లబ్ధిదారులను ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం రెండో విడత లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేస్తోంది. ఈ జాబితాను ఈ నెలాఖరులోగా ప్రకటించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రెండో విడతలో లబ్ధిదారుల ఎంపికపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రతీ గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక ఉండేలా జాబితా రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. లబ్ధిదారుల జాబితా ఎంపికలో ఎమ్మెల్యేల సూచనలను అధికారులు పరిగణలోకి తీసుకుంటున్నారు. రెండు విడుతల్లో కలిపి మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల మంది లబ్ధిదారులతో జాబితా రూపొందించి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులను ప్రకటించటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జూన్‌లోగా తొలి విడత డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## భద్రాచలంలో కమనీయంగా సీతారాముల కల్యాణం... పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. కాగా, భద్రాచలంలోని మిథిలా మైదానంలో సీతారాముల కల్యాణ వేడుకకు వేదికగా నిలిచింది. అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేశారు. ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉదయం 9 గంటలకు కల్యాణ క్రతువు ప్రారంభం కాగా, 10 గంటల సమయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మిథిలా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను దేవాలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. సీతమ్మకు ధరింపజేసే మంగళసూత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు పోగులు కలిగిన ఈ మంగళసూత్రంలో ఒకటి సీతమ్మ పుట్టింటి వారిది కాగా, మరొకటి అత్తగారింటి వారిది. మూడవ పోగును భక్త రామదాసు తయారు చేయించారు. కల్యాణ ముహూర్త సమయం 12.02 నిమిషాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లంను అద్దారు. ఆ తరువాత మాంగల్యధారణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. భక్తుల రామ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.



సీతారాముల కల్యాణ ఘట్టం



12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది. ఈ వేడుకను చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేసవి వేడిని సైతం లెక్కచేయకుండా భక్తులు తరలిరావడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సీతారాముల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అటు, ప్రతి సంవత్సరము టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తుంది. ఈ సందర్భంగా ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు సతీసమేతంగా చేరుకున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు.

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. పేదవాడి ఇంట కంచంలో సన్నబియ్యం... కళ్లల్లో ఆనందం... స్వయంగా రుచిచూశానని భావోద్వేగభరితంగా వివరించారు. సారపాకలో... స్వయంగా లబ్ధిదారుల ఇంట సహపంక్తి భోజనం చేసి పథకం అమలును స్వయంగా పరిశీలించానని వెల్లడించారు. అంతకు ముందు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి - ఎస్ఎఫ్ఐ

### పోల్కంపల్లిలో ఎస్ఎఫ్ఐ నూతన గ్రామ కమిటి ఎన్నిక

### ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పి.స్టాలిన్




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 6 ( నేటి శుభోదయ): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పి.స్టాలిన్ అన్నారు ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి స్టాలిన్ హాజరై మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రం ప్రభుత్వాలు విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పట్ల ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన గ్రామ అధ్యక్షులుగా వి. చరణ్, కార్యదర్శిగా పి.శ్రీహరి ఉపాధ్యక్షులుగా వికాస్, సంజయ్, కార్తీక్, శివ శంకర్, భగత్, ఈశ్వర్ సహాయ కార్యదర్శులుగా అర్జున్, వి కార్తీక్, ప్రకాష్ కారత్ కౌశిక్, నవీన్ వరప్రసాద్ లు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఏ.నరసింహ, నాయకులు పి.యాదయ్య, రైతు సంఘం గ్రామ కార్యదర్శి కంబాలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాముడి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### రంగాపూర్ ఆంబోత్ తండా గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 6 (నేటి శుభోదయ): శ్రీరాముడి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు ఆదివారం శ్రీరామ నవమి రోజున మంచాల మండలంలోని రంగాపూర్ గుడిబండ సీతారాముల కల్యాణానికి మరియు ఆంబోత్ తండా లోని ధర్మాయచెరువు వద్ద బుడియా బాపు పెద్దపూజ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమి వేడుకలను గ్రామాల్లోకి ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని రంగాపూర్ గుడిబండ రామలింగేశ్వర ఆలయానికి మరియు ఆంబోత్ తండా ధర్మాయచెరువు బుడియాబాపు గుడి వద్దకు రోడ్డు మంజూరు చేయడంతో పాటు దేవస్థానాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పాండురంగారెడ్డి బైరిక రమాకాంత్ రెడ్డి మోతిరాం నాయక్ రాందాస్ నాయక్ చీమల జంగయ్య కారింగు జంగయ్య గౌడ్ మాధవరెడ్డి బాలకోటి నాయక్ హరిలాల్ కుమార్ బిచ్య నాయక్ దాసు గౌడ్ శ్రీనివాస్ నాయక్ మారగోని మాసయ్య గౌడ్ బాల్ రెడ్డి కాళ్ళ చంద్రమ్మ మార సురేష్ ఏర్పుల సంజీవ ఏర్పుల రాజు మంతని శివ రమేష్ రాంచంద్రి సింగారం సుమన్ తిరుమలేష్ గణేష్ రామకృష్ణ చెరుకు నర్సింహా అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యంతో పేదోడి ఇంట్లో భోజనం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపహాడ్, ఏప్రిల్ 06, (నేటి శుభోదయ), బూర్గంపహాడ్ మండలం మండలంలోని సారపాక పంచాయతీ పరిదిలోని ముత్యాలంపేట గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులైన బోరం శ్రీనివాస్ - రాధా గృహాన్ని ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించారు.



ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార, చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, బూర్గంపాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, మంత్రులను బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు హారతితో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని ముఖ్యమంత్రికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.



## కంఠం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** నందిపేట మండలంలోని కంఠం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి సౌకర్యం,టాయిలెట్స్, టెంట్ల ఏర్పాటు వంటి విషయాల్లో శ్రద్ధ తీసుకోవాలని అధికారులను కోరారు. రైతులు సజావుగా ధాన్యం విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తవ్వాలన్నారు. ఐకేపీ సిబ్బంది పూర్తినిష్టతో సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సాయికుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిరంజీవి, బీజేపీ సీనియర్ నాయకుడు మేర రాములు, దారం రాజు, గుండ్ల పోశెట్టి, దారం పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా రాములోరి కళ్యాణం

### వర్తక సంఘం ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం



దమ్మపేట ప్రతి నిది**(నేటి శుభోదయ):** దమ్మపేట మండల కేంద్రంలో బాలాజీ సెంటర్ నందు వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. రామనామ స్మరణతో ప్రాంగణం అంత మారు మ్రోగింది సీతా రాముల కళ్యాణన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ద లతో తిలకించారు. జై శ్రీ రామ్ జై శ్రీ రామ్ నినాదాలతో గ్రామం లో అద్మాత్మిక శోభ ఏర్పడింది. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తుల కు ప్రసాద వితరణ చేసారు ఈ కార్యక్రమం లో వర్తక సంఘం సభ్యులు వివిధ పార్టీ ల రాజకీయ నాయకులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం చూసి తరించిన భక్తజనం..

### ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు.

### రామ నామ స్మరణలతో మారుమోగిన భద్రాద్రి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 06, (నేటి శుభోదయ),: జగదానంద కారకుడు, జగదభి రాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కల్యాణ వేడుక ఆదివారం భద్రాచలం లో కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు. లోక




కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్చారణల నడుమ కల్యణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ



వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణ



క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఘ్నాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు. కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జిలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీ రామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు. రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది. మిథిలా స్టేడియానికి చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు



సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శశాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు. పాల్గొన్న దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు. పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలోపోలీస్ యంత్రాంగం పట్టిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేసింది.

## శ్యామప్రసాద్, దీన్ దయాల్, అటల్ జీ ఆశయాలను సాధిద్దాం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ ఒక రాజకీయంగా ఎదురులేని శక్తిగా ఎదిగింది అంటే కారణం 7 దశబ్దల నుండి ఎందరో మహనీయుల జీవితాల త్యాగ ఫలం అన్నారు. జాతియోధ్యమ నాయకులు శ్యామ్ ప్రసాద్ ముకర్జి 1951 లో మొదట జన సంఘ్ స్థాపించిన తరువాత భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన నాయకుడు దీన దయాల్ ఉపాధ్యాయ అన్నారు. దీనదయాల్ జీ ఆశించినట్టుగా చిట్టాచివరి పేదోనికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో భారత దేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యమైన దేశాంగా, ప్రపంచ దేశాలలో



విశ్వగురువుగా నెలబెట్టాలనే ఆశయంతో, జాతీయ పునరనిర్మాణం లక్ష్యంగా 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు. భారతీయ జనతా పార్టీకీ రాత్రికి, రాత్రే వచ్చిన విజయం కాదని ఈ విజయాల వెనుక ఎందరో మహనీయుల బలిదానాలు, నమ్మిన సిద్ధాంతం కోసం,కాషాయ జెండా పట్టుకొని అలుపెరగని పోరాటాలు చేస్తూ ఎన్ని అణచివేతలకు గురి చేసిన, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన, భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అంటూ 7 దశబ్దలుగా ఎందరో నాయకుల, కార్యకర్తల పోరాట ఫలితం ఈ రోజు మూడోసారి అధికారంలో కూర్చోబెట్టాయని అన్నారు. 2 సిట్లతో మొదలై ఈ రోజు మూడో సారి ఏకగ్రీవంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేవిధంగా ఎదగడం జరిగిందని అన్నారు. ఒక సామాన్య కుటుంబం లో పుట్టి చాయ్ అమ్ముకున్న వ్యక్తిని కూడా ఈ రోజు దేశ ప్రధానిగా చేసిన ఘనత కేవలం భారతీయ జనతా పార్టీకే దక్కుతుందని, కుల, మత, లింగ వివక్షత లేకుండా అన్ని వర్గాల సంక్షేమం , అభివృద్ధి కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. గత 10 ఏళ్ల నరేంద్రమోదీ మన బిజెపి పరిపాలన చూస్తే అనేక విప్లవత్మక విజయాలు సాధించడం జరిగిందన్నారు 76 ఏళ్ల స్వాతంత్రంలో వివిధ దేశాల రాయబారులు, అధిపతులు వస్తే ఢిల్లీలో సమాధుల దగ్గర పూల మాలలు వేశారు అలాంటి చరిత్రను మార్చి ఈ దేశ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా సరయు నదిలో స్నానం చేసి, గంగ హారతి తీసుకొని, అయోధ్యలో రామున్ని దర్శించుకునేల అయోధ్య పునః నిర్మాణం చేసిన ఘనత బిజెపిది అన్నారు. ఈ దేశంలో అట్టడుగు స్థాయి పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలనే దీన్ దయాల్ జీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ దేశ ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి అవస్ యోజన,గరీబ్ అన్న కళ్యాణ్ యోజన ,ఆయుష్మాన్ భారత్,పసల్ భీమా యోజన,ఉజ్వల యోజన,సూకన్య సమృద్ధి యోజన,ముద్ర లోన్స్,ఇలా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. వికసిస్తున్న భారత దేశంలో బిజెపి సాధించిన విప్లవత్మక విజయాలు ఎన్నో ఉన్నా ఇంకా సాధించవలసినవి కూడా చాలా ఉన్నాయని భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలన్న శ్యామప్రసాద్ ముఖర్జీ, దీనదయాల్ ఉపాధ్యాయ, అటల్ జీ అద్వానీలా కల సాకారం చేయాలన్నా,ఈ దేశాన్ని అఖండ భారతంగా తీర్చిదిద్దలన్నా కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం చూసిన, విన్న వారి జన్మ ధన్యం

### పంచముఖి హనుమాన్ మందిరంలో శ్రీ సీతా రాములు కళ్యాణం భక్తి తో చేసే పూజ భగవంతునికి చేరుతుంది

నిజామాబాదు జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** శ్రీ సీతా రాముల కళ్యాణం చూసిన, విన్న వారి జన్మ ధన్యం అవుతుందని,నిత్య నూతనంగా ఉండే పరమాత్ముని పట్టుకుంటే మనిషి జన్మకి సార్ధకత లభిస్తుందని వేద పండితులు, పురోహితులు నంభి నరహరి ప్రవచనం చేశారు. భక్తితో చేసిన ఏ పూజ అయిన భగవంతుడు ఇష్ట పడతారని అన్నారు. అధివారం వినాయక నగర్ లోని శ్రీ పంచ ముఖి హనుమాన్ ఆలయంలో శ్రీ సీతా రాముల





కళ్యాణం హిందూ వాహిని, హైందవ సేన ఉత్సవ సమితి, పంచముఖి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నంభి నరహరి, శౌర్య, కృష్ణ పురోహితులు కన్నుల పండుగగా నిర్వహించారు. లోక కళ్యాణర్థం స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించడం, కళ్యాణ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ప్రవచనం చేస్తూ.. హైందవ సంస్కృతి, సనాతన ధర్మం అంటే ఏమిటి, భక్తి అంటే ఏమిటి? భక్తి ఎలా ఉండాలి అనే విషయాలను అర్థం అయ్యేలా చెప్పారు. దీపం అంటే జ్ఞానమని, చీకటిని తొలగించి వెలుగులు చూపించేది ధీపమని, అలాంటి ద్వీపము ప్రతి ఇంట్లో ఉదయం, సాయత్రం దేవునికి సమర్పించడం ద్వారా మంచి మార్గమును చూపిస్తారని అన్నారు. దేవుని భక్తితో ఆరాధిస్తే అందరికీ పుణ్యం వస్తుందని, చిత్తంతో పూజలు చేయాలని అన్నారు. మంచి ఆలోచనతో కళ్యాణం లో పాల్గొంటే సద్గతి వస్తుందని, దేవత మూర్తుల వలే ఎప్పుడు చిరు నవ్వుతో ఉండాలని సూచించారు. ఏ కర్మను ఆచరించాలన్న, పూజ కార్యక్రమాలు చేయాలన్న యజ్ఞోపవీతం తప్పని సరి ఉండాలని తెలియజేశారు. ఒక్క క్షణం కూడా మనిషి ఏ కర్మ చేయకుండా ఉండరని, మనసుతో గాని, మాటతో గాని, శరీరం తో గాని కర్మ చేస్తుంటారని, ఎన్ని పూజలు చేసిన ఏ పలితం రావడం లేదని చాలా మంది అంటుంటారని, మనం చేసిన కర్మల వల్లనే శుభ, ఆశుభ ఫలితాలు వస్తాయని అన్నారు. చేసిన పాప కర్మలకు గనుక ఫలితాలను వెంటనే ఇస్తే మనిషి జీవించలేడని, మంచి కర్మలకు కూడా వెంటనే పలితం రాదని, కర్మకు పలితం మాత్రం తప్పని సరి వస్తుందని అన్నారు. కర్మ లకు మూడు ఫలితాలు వస్తాయని, కర్మ కావాలంటే శరీరం ఉంటేనే కర్మ ఉంటుందని, కర్మేంద్రియాలు, పంచ జ్ఞానేంద్రియాలు, పంచ ప్రాణాలు, దైవం ఉండటం వల్లనే కర్మ ఫలితాలు కలుగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సత్ కర్మలు చేయాలని సూచించారు. ధర్మం అంటే కాలం ప్రకృతి ఉందో వాటి ద్వారా ఏర్పడేదే కలిగే ఫలితం సనాతన ధర్మమని, సనాతన ధర్మం అంటే హిందూ మతం, వైదిక ధర్మం, ఇది శాశ్వతమైన, సర్వకాలికమైన, సృష్టికి మూలమైన ధర్మం అని నమ్మకం. ఇది కేవలం ఒక మతం కాదు, ఒక జీవన విధానం, ఇది మానవ జీవితం విశ్వం యొక్క సత్యాలను వివరిస్తుందని,"సనాతన" అంటే శాశ్వతం, "ధర్మం" అంటే ధర్మం సత్యం. దీనిని హిందూ మతం యొక్క మరొక పేరు, దీనిని వైదిక ధర్మం అని కూడా అంటారని తెలిపారు. అనంతరం ఆలయంలో తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు, హిందూ వాహిని, హైందవసేన ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రామయ్య సేవలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్....!

**యాత్రికులకు పులిహోర మజ్జిగ పానకం పంపిణీ చేసిన బివి రాజు..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 06, (నేటి శుభోదయ): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి దేశ నలుమూలల నుండి వచ్చిన భక్తులకు యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పలు సేవలు అందించారు. ప్రధానంగా రామాలయం రోడ్డులో ప్రత్యేకస్టాలను ఏర్పాటు చేసి యాత్రికులకు భక్తులకు పులిహోర పానకం మజ్జిగ మంచినీటి ప్యాకెట్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి లు మాట్లాడుతూ దేశ నలుమూల నుండి వచ్చి యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పులిహోర పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా మండే ఎండలను దృష్టిలో పెట్టుకొని పులిహోరతో పాటు పానకం మజ్జిగ మంచినీళ్లను కూడా అందిస్తున్నామని. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఈ విధంగా సహాయ చేయడం ఎంతో ప్రత్యేకమని బీవీ రాజు స్పష్టం చేశారు. దక్షిణ మధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో యాత్రికులకు సేవ చేయాలని లక్ష్యంతో తానే స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యానని ఇంత మంది భక్తులకు లేదనకుండా పులిహోర పానకం మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటుచేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీని ఈ సందర్భంగా బీవీ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తులకు అందించారు

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



వెల్దండ**(నేటి శుభోదయ):** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కంటోనిపల్లి గ్రామంలో 156 బూత్ అధ్యక్షుడు కంటం శివప్రసాద్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంటం శివ ప్రసాద్ మాట్లాడుతూ జన సంగ్ నుంచి 1980,ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన దయాల్ ఉపాధ్యాయ్,అటల్ బిహారి వాజ్‌పేయి,ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ,ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట దర్శన్, కంటం వెంకటేష్,కంటం శ్రీనివాసులు,కంటం శేఖర్,బీజేవైఎం అధ్యక్షులు కంటం రవి,ప్రణీత్, పెద్ది వెంకటేష్,గ్రామ బీజేవైఎం తోట వంశీ,కార్యకర్తలు కిరణ్,కుమార్,శివ శేఖర్ శివ శంకర్,రాజు,చంద్రకాంత్,కొండల్, రాము,శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా సిటీ రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 6 (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలంలో "ఫార్మా సిటీ" పేరుతో, తాజాగా "ఫ్యూచర్ సిటీ"గా పిలుస్తున్న ప్రాజెక్టు కోసం రైతుల భూములను అక్రమంగా ఆక్రమిస్తున్న వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ స్పందించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు, స్థానిక పాత్రికేయులతో ఒక సమావేశం నిర్వహించి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ – గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో, ఫార్మా సిటీ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో ముందుందని , ప్రతి ఎకరాకు 121 గజాల స్థలం కేటాయించడంతో పాటు, కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నామని గుర్తుచేశారు. ఇది రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న అనుకూల నిర్ణయమని ఆయన తెలిపారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల సమయంలో ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మాత్రం "ఫ్యూచర్ సిటీ" పేరిట అదే ప్రాజెక్టును కొనసాగిస్తున్నట్లు విమర్శించారు. ఈ క్రమంలో పోలీసులు, అధికార యంత్రాంగాన్ని వినియోగించి రైతుల భూములను బలవంతంగా లాక్కొంటున్నారని మండిపడ్డారు. ఇది చట్ట విరుద్ధం మాత్రమే కాకుండా, రైతుల హక్కులపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రభుత్వం తక్షణమే ఈ చర్యలను నిలిపివేయకపోతే, బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి భారీ స్థాయిలో ఉద్యమాన్ని ప్రారంభిస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా, ఏప్రిల్ 07న మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి ఈ అంశంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కూడా మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు వెల్లడించారు. రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.

## బుల్కాపూర్ వార్డులో ఘనంగా సీతారాముల కళ్యాణమహోత్సవం

**పూజలో పాల్గొన్న జూలకంటి నందిత వేణుగోపాల్ రెడ్డి**



శంకర్ పల్లి (నేటి శుభోదయ): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వార్డులో మాజీ కౌన్సిలర్ జూలకంటి లక్ష్మమ్మ రాంరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని కౌన్సిలర్ లక్ష్మమ్మ రాంరెడ్డి కొడుకు కోడలైన జూలకంటి నందిత వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 39 సంవత్సరాలగా సీతారాముల కళ్యాణం తమ కుటుంబం చేతుల మీదుగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. రామ నామంతో భారతీయులకు విడదీయలేని అనుబంధం ఉందని, నేటికీ రాముని బాటలో నడిచే భారతీయులకు ఎందరో ఉన్నారని అన్నారు. రామనామం చిరస్మరణీయం అని, ఒకే మాట ఒకే బాణం అనే రాముని మాటలు భారతీయులకు ఎంతో ఆదర్శ ప్రాయం అన్నారు. గ్రామస్తులందరూ ఒకే వేదికపై చేరుకొని, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. సీతారాముల కళ్యాణం అనంతరం గ్రామ ప్రజలకు తీర్థప్రసాదాలు అన్నప్రసాదన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అర్ధరాత్రి సిపిఎం నాయకుల అరెస్టులను ఖండించండి

సిపిఎం అంటే పాలకులకు భయమెందుకు..

భద్రాచలం పట్టణసమస్యలు పరిష్కరించమనటం నేరమా..

అరెస్టులతో ప్రజా ఉద్యమాలు అనచలేరు.

పట్టణ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మా పోరాటం ఆగదు.

సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 06, (నేటి శుభోదయ): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ధమనకాండ సాగిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ రామనవమి కి భద్రాచలం పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు భద్రాచలం పట్టణంలో సిపిఎం నాయకులను ముందస్తు అరెస్టులు చేయటం అప్రజాస్వామిక చర్యగా సిపిఎం ఆరోపించింది. అర్ధరాత్రి సిపిఎం నాయకులను అరెస్టు చేయడాన్ని పార్టీ పట్టణ కమిటీ తీవ్రంగా ఖండించింది.ఇలా ప్రశ్నించే గొంతులను ఎంతకాలం అనిచివేస్తారని, ప్రజా ఉద్యమాలను అణిచివేయటం కాంగ్రెస్ ప్రభుత్వం తరం కాదని, అర్ధరాత్రి పోలీసులు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, సీనియర్ నాయకురాలు నాదెళ్ల లీలావతి,బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లను అరెస్టు చేసి ఎక్కడో కిన్నెరసాని పోలీస్ స్టేషన్ కు తరలించడం హేయమైన అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు లు ఒక ప్రకటనలో ఖండించారు. భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కారం చమని కోరడం నేరమా అని అన్నారు. సిపిఎం అంటే పాలకులకు భయం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర విభజనలో నష్టపోయిన భద్రాచలం ప్రాంతాన్ని అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం పార్టీ గత అనేక సంవత్సరాలుగా పోరాడుతూనే ఉన్నదని, గత పాలకులు భద్రాచలం పట్ల తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేశారని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడవడం సరైనది కాదని అన్నారు. భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని మేనిఫెస్టో లో పెట్టిన కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నమేంటో చెప్పాలని ప్రశ్నించారు. పోలవరం బ్యాక్ వాటర్ తో తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలంతో పాటు పలు గ్రామాలు ముంపుకు గురవుతున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని కోరారు. గోదావరికి ఇరువైపులా కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేసి పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు అనుమతి కోరితే అరెస్టులు చేస్తారా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధరాత్రి అరెస్టులు, లాఠీ చార్జీలు, అక్రమ కేసులు ఎటువంటి పద్ధతులు మానుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు

## అనారోగ్యంతో వున్నా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తను పరామర్శించి, నిత్యావసర సరకులను-ఆర్థిక సహాయం చేసినా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు – తెలంగాణా బీసీ మహాసభ జిల్లా కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్ గారు...

నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఆదివారం రోజు స్థానిక ముదిరాజ్ వీధిలోని ముదిరాజ్ సంఘం దగ్గర డివిజన్ నెంబర్ 44లో 40 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా, అంకితభావంతో పనిచేస్తున్నటువంటి కార్యకర్త ఐలాపురం యాదగిరి అలియాస్ మేసిడి యాదగిరి కొన్ని నెలల కిందట నుంచి పక్షవాతంతో మంచం పట్టి ప్రస్తుతం కడుపులో పేగులు దెబ్బతిని కడుపు వాపుతో ఉబ్బి పోయి వుండి మంచం నుండి క్రిందికీ దిగలేని పరిస్థితుల్లో తీవ్రమైనటువంటి అనారోగ్యంతో మంచం పట్టిన యాదగిరిని ఈరోజు కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి సీనియర్ నాయకులు- తెలంగాణా బీసీ మహాసభ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ కోనేరు సాయికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల శేఖర్ వేముల దేవి దాసు ఎడ్ల అశోక్ లు ముదిరాజ్ వీధిలో గల వారి ఇంటి వద్దకు వెళ్లి





యాదగిరికి మనోధైర్యంను చెప్పి ఒక సంచి బియ్యము రెండు నెలలకు సరిపడా పప్పులు, ఉప్పులు, నూనె, పసుపు, కారము, చింతపండు, సబ్బులు, చక్కెర, చాపత్తి తదితర నిత్యవసర వస్తువులు అన్నీ కూడా స్వయంగా ఆదే ప్రవీణ్ కుమార్ అందజేయడం జరిగింది, 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేసిన ఆయన ఈరోజు మంచం పట్టడంతోని ఆయనను ఆదుకోవాల్సినటువంటి కనీస ధర్మంగా భావించి శ్రీరామ నవమి నాడు ఈ యొక్క కార్యక్రమం తలపెట్టడం జరిగింది, ఈ సందర్భంగా పెద్దలు ఆదే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ త్వరగా యాదగిరి కోలుకోవాలని కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెద్దలు యాదగిరిని రాజధాని హైదరాబాదులో మంచి ఆసుపత్రిలో ప్రభుత్వం తరపున వైద్య సహాయం అందేటట్లు ఈ విషయంలో మన ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారికి మెరుగైనా వైద్య సదుపాయం కలిగించి తక్షణం వారు కోలుకోని తిరిగి పార్టీ కార్యక్రమంలో%ు% ప్రజా జీవితంలో పాల్గొనేటట్లు చూడాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరడం జరిగింది, ఇంకా తానీప్పుడు భార్యా పిల్లలు లేని ఒంటరి జీవితం గడుపుతున్నారు కాబట్టి వారిని ఎల్లవేళలా కంటా కనిపెడుతున్నటువంటి చెల్లెలు బాలామణి,అల్లుడు అనిల్ లను కూడా ఆదుకొవాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరడం జరిగింది, తాను తిరిగి ప్రజా జీవితంలో కాంగ్రెస్ పార్టీకి వారి సేవలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వారికి మనోధైర్యంను చెబుతూ తమకు తోచింది పండుగ పూట శ్రీరాముల వారి కళ్యాణం సందర్భంగా ఇటువంటి మంచి పనికి మన దేవా దేవుడు శ్రీరాముల వారే ఆదేశించినట్లు భావిస్తూన్నాననీ, నాతో ఈ ఉడతా సహాయం చేయడం జరిగిందని చెప్పడం జరిగింది...

## కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన ప్రతి మహిళా కార్యకర్తలకు న్యాయం చేస్తాం

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్**



శంకర్‌పల్లి **(నేటి శుభోదయ):** ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని, పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి మహిళా కార్యకర్త ముందుకు రావాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ పామెన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మహిళ విభాగం నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. శ్రీజ్యోతి మాట్లాడుతూ మహిళా సాధికారతకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. మహిళాలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, నేడు స్త్రీలు బయటకు వచ్చి పురుషులతో పోటీగా చదువుతూ, రాజకీయం చేస్తూ తమ విజయాన్ని సొంతం చేసుకుంటున్నారు అని, ఆధునిక కాలంలో ఆడది అబల కాదు సబల అనగా పురుషులతో సమాన స్థాయికి చేరుకోగలరని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని, పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి మహిళా కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, సెక్రటరీ, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు, బ్లాక్ ప్రెసిడెంట్ లు, మండల్ ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా శ్రీరామ నవమి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మోర్తాడ్**(నేటి శుభోదయ):** ఆదివారం నాడు మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో శ్రీ సీతా రాములా కళ్యాణం అంగరంగ వైభవంగా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది గ్రామస్తులందరు కలసి కట్టుగా ఉండి శ్రీ సీతారాములా కళ్యాణం జరిపించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం చేశారు సాయంత్రం శ్రీ సీతా రాముల వారి విగ్రహాలను ఊరేగింపు, శోభయాత్ర చేసారు. కార్యక్రమాలలో హనుమాన్ మాల భక్తులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, యువకులు మరియు మహిళలు పాల్గొన్నారు.




## భద్రాచలం లో 9 ఏళ్ల తర్వాత మళ్ళీ మొదలైన సంప్రదాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 06, (నేటి శుభోదయ): ,తెలుగు రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు శ్రీరాముని జన్మదినాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ శుభ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 ఏళ్ల తర్వాత ఒక సంప్రదాయానికి మళ్లీ ప్రాణం పోశారు. తెలంగాణ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో రామ నవమి సందర్భంగా ముఖ్యమంత్రి తరపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించడం ఒక ఆనవాయితీ. అయితే 2015లో అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారు. ఆ ఏడాది ఆయన స్వయంగా భద్రాచలం వెళ్లి రాములోరి కి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కానీ ఆ తర్వాత ఈ సంప్రదాయం నిలిచిపోయింది. మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం చేరుకుని శ్రీరామునికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. తెలంగాణలో చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన భద్రాచలం రామాలయానికి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో మళ్లీ ఈ సంప్రదాయాన్ని ప్రారంభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. భక్తులు, ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. భద్రాచలంలో శ్రీరామ నవమి వేడుకలు ఎంతో వైభవంగా జరుగుతుండగా, ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి రాములోరికి కానుకలు సమర్పించడం ఈ వేడుకలకు మరింత శోభను చేకూర్చింది. ఈ చర్య భక్తుల్లో మరింత భక్తి భావాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.





## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**రామనామ స్మరణతో మార్మోగిన కళ్యాణ మండపాలు**

ముత్తారం మండల ప్రతినిధి:**(నేటి శుభోదయ):** ఆదివారం ముత్తారం మండలంలోని ముత్తారం, అడవిశ్రీరాంపూర్, ఓడెడ్,కేశనపల్లి, పారుపల్లి, లక్కారం, ఖమ్మంపల్లి గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ముత్తారంలో భక్తులకు మజ్జిగ పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ముత్తారం ఎస్సై గోపతి నరేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లోకకళ్యాణార్థం జరిగే కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# స్వీపర్లు ,స్కావెంజర్లకు ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలి




నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఈరోజు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు స్కావెంజర్ల జనరల్ బాడీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు టి. చక్రపాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు స్కావెంజర్లకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా వేతనాలు నిర్ణయించు బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని అన్నారు. కేటాయించిన డబ్బులను స్థానిక ప్రధానోపాధ్యాయులు, పాఠశాల మహిళా సంఘం ఖాతాలో జమ చేయడం జరుగుతుందని కానీ స్థానిక అధికారులు కార్మికుల పనికి కేటాయించిన డబ్బులను ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో గాక ఇష్టా రీతిన వేతనాలు చెల్లించడం జరుగుతుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వీపర్లు స్కావెంజర్లను కార్మికులుగా గుర్తించాలని, చట్ట ప్రకారం కార్మికులకు 26వేల రూపాయల వేతనం అమలు చేయాలని, పిఎఫ్ ,ఇఎస్ ఐ, ఇన్సూరెన్స్ ,యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ తరఫున ఎల్లవేళలా పోరాటానికి సిద్ధంగా ఉంటామని యూనియన్ ఇచ్చే పిలుపులో మీరంతా భాగస్వాములు కావాలని యూనియన్ విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారులి. అనంతరం జిల్లా నూతన కమిటీని 18 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 1. గౌరవ అధ్యక్షులుగా- వై. ఓమయ్య 2. అధ్యక్షులుగా- టీ. చక్రపాణి 3. ఉపాధ్యక్షులుగా-రాధా, స్రవంతి 4. ప్రధాన కార్యదర్శిగా- వసంత 5. కార్యదర్శిగా-సోఫియా, ఉదయ లతోపాటు 13 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



పులిచెర్ల,ఏప్రిల్ 6 ,(నేటి శుభోదయ):- పలమనేరులో శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని బజారువీధిలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి దంపతులు పాల్గొని సీతారామాంజనేయ స్వామి వార్లను దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు వారిని ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అమరనాథ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యంతో రాణించాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్వీ బాలాజీ, ఆర్బీసి కుట్టి, గిరిబాబు,సుబ్రహ్మణ్యం గౌడ్, క్రిష్ణ మూర్తి, మదన్, శ్రీధర్, కిరణ్, బిఆర్సి కుమార్, లోకేష్ ఆచారి తదితరులు ఉన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పులిచెర్ల,ఏప్రిల్ 6 ,(నేటి శుభోదయ):- పులిచెర్ల మండలంలో కల్లూరు ,మతుకువారి పల్లి,కొత్తపేట గ్రామలలో మండల అధ్యక్షులు మోబినా గారి ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదాస్ లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి,మునిరత్నం, కృష్ణమా నాయుడు,గజేంద్ర, ఎర్రయ్య,వాసు,నరేష్,బావాజీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మ హత్య



శంకర్పల్లి **(నేటి శుభోదయ):** శంకరపల్లి మండలంలోని చిన్న శంకరపల్లి గ్రామానికి చెందిన బద్ధం హన్మంత రెడ్డి తండ్రి పాండురంగారెడ్డి వయస్సు 48 సంవత్సరాలు గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ సభ్యులతో గొడవ పడుతున్నాడని , ఇదే విషయంలో భార్య మరియు కొడుకులతో గొడవపడి



ఇంట్లో నుండి 04/04/2025 నాడు వెళ్లిపోయాడని, మళ్ళీ ఇంటికి రాలేదని కనపడటం లేదని అతని భార్య బద్ధం అనిత ఫిర్యాదు మేరకు శంకరపల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఈ రోజు ఉదయం అందాజ 08 గంటలకు స్థానికుల సమాచారం మేరకు బద్ధం హన్మంత రెడ్డి చిన్న శంకరపల్లిలోని తన స్వంత వ్యవసాయ భూమిలో మృతునిగా పడి ఉన్నదని తెలిసి, పోలీస్ వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని వారి కుటుంబ సభ్యుల మరియు ఇతరుల సమక్షంలోనే పంచనామా నిర్వహించి పోస్ట్ మార్టం కి చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించతమైనది. మృతుడి కుటుంబ సబ్యులు, బందువులు మరియు ఇతరుల సమాచారం మేరకు బద్ధం హన్మంత రెడ్డి ఆర్థిక కారణాల వల్ల ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని తెలుస్తున్నది. సరైన మరణ కారణం పోస్ట్ మార్టం తదుపరి నివేదిక ద్వారా తెలుసుకొని దర్యాప్తు చేస్తామని శంకరపల్లి సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు 1. అరవింద్ రెడ్డి (23) 2. ప్రణీత్ రెడ్డి (21) లు వున్నారు.

# శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు....

## ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్ :**(నేటి శుభోదయ):** ఆర్మూర్ లోని సుప్రసిద్ధ దేవాలయం నవనాథ సిద్దుల గుట్ట పై గల రామాలయం లో శ్రీ రామ నవమి సందర్భంగా అర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి స్వామివారికి తలంబ్రాలు పట్టు వస్త్రాలుసమర్పించి కళ్యాణం లో పాల్గొన్నారు. పూజారుల మంత్రోచ్చారణలతో శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది కళ్యాణమనంతరం భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అర్మూర్ పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు పవన్ పండిట్, అయ్యప్ప శీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖందేష్ శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు,సిద్దులగుట్ట డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



# గురువులు చెప్పిన పాఠాలు వింటే విద్యార్థులు భవిష్యత్తులో జ్ఞానవంతులవుతారు.....

## సైఫాబాద్ ఏసిపి సంజయ్ కుమార్

## ఘనంగా లిటిల్ స్టార్ హై స్కూల్ 25 వ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం..

## ఆటపాటలతో అలరించిన విద్యార్థులు....

## పాల్గొన్న వందలాది విద్యార్థులు....

**(నేటి శుభోదయ):** గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా వింటే విద్యార్థులు జ్ఞానవంతులు అవుతారని సైఫాబాద్ ఏసిపి సంజయ్



కుమార్ అన్నారు శనివారం వారం రాత్రి మొయినాబాద్ మండల కేంద్రంలో పద్మావతి గార్డెన్ లో లిటిల్ స్టార్ హై స్కూల్ సిల్వర్ జూబ్లీ ఘనంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా సైఫాబాద్ ఏసిపి సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా వింటే భవిష్యత్తులో జ్ఞానవంతులు అవుతారు తల్లిదండ్రులు కంటే విద్యార్థి ఉన్నత స్థాయికి దిగినప్పుడు ఎక్కువ ఆనందపడేది. గురువులే అని తన గతంలో టీచర్గా చేసినటువంటి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు సమాజంలో అన్నిటికంటే పవిత్రమైనటువంటిది. విద్యార్థులు చదువుల సమయాన్ని దృష్టిలో పెట్టుకొని చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకోవాలని వెల్లడించారు ముఖ్యంగా ఉపాధ్యాయులు బోధించిన అంశాలను విద్యార్థులు మనసులో పెట్టుకొని క్రమశిక్షణతో పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలకు చేరుకునవచ్చని వివరించారు అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిదని బావి భారత భవిష్యత్తు నిర్మాతలను ఉపాధ్యాయులే నిర్మిస్తారని గుర్తు చేశారు విద్యార్థి భవిష్యత్తు తరగతి గదులే నిర్మించబడుతుందని అలనాడు శ్రీ శ్రీ అన్నారని వెల్లడించారు విద్యార్థులు విద్యతోపాటు సమాజంలో సేవా గుణాలు అలవర్చుకోవాలని ఉద్బోధించారు కనిపించిన తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను సైతం ఎక్కడ ఉన్న ఏ స్థాయిలో ఉన్న మర్చిపోకూడదని తద్వారా వారికి వీలు చిక్కినప్పుడల్లా పలకరించుట




సైతం చేసుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవాలని పేర్కొన్నారు అనంతరంపూర్వవిద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అకుల పద్మారావు, పాఠశాల ప్రిన్సిపల్ రాజశ్రీ, ఉపాధ్యాయులు జాఫర్, తలారి శ్రీకాంత్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం

## మనగల్లు పట్టణ పరిధిలోని అంతిరింతుర కొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం



ఆమనగల్లు(నేటి శుభోదయ): మున్సిపాలిటీ పరిధిలోని అంతిరింతుర కొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.అర్చకులు నాగ ఫణి శర్మ,వెంకటేశ్వర శర్మ దంపతులు కర్నాటి సంజన -విక్రం రెడ్డి,గుజ్జరి స్రవంతి -ప్రవీణ్ చేతుల మీదుగా కళ్యాణాన్ని జరిపించారు.కల్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా సివిల్ కోర్టు జడ్జి కాటం స్వరూప,ఎస్ఐ వెంకటేష్ లు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ అనంతరం భక్తులకు ఆశీర్వచనం నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్,వైస్ చైర్మన్ దుర్గయ్య,మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్,కౌన్సిలర్లు సుండూరి ఝాన్సీ శేఖర్,దివ్య శ్రీకాంత్ సింగ్,దుడ్డు కృష్ణ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగిశెట్టి యాదగిరి,పరమేష్ గౌడ్,దుడ్డు ఆంజనేయులు యాదవ్,ఉప్పుల రాములు,దుడ్డు మల్లేష్, రామచంద్రీ,వెంకటయ్య,తిరుపతి,నర్సింహ,కృష్ణ ఉన్నారు.





# బీజేపీ పార్టీ జెండా ఎగురావేసిన....నందిపేట్ మండల అధ్యక్షుడు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నందిపేట్ మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది మండల అధ్యక్షులు పట్టేలా రాజు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగ సురేష్ మండల ఉపాధ్యక్షులు గాండ్ల నర్సా గౌడ్ మాజీ ఎంపిటిసి రాజు సీనియర్ ప్రధాన కార్యదర్శిలు కస్తూరి గంగాధర్ కొత్తూరు ప్రవీణ్ సాయికుమార్ కుందపురం భోజన్న శ్రీనివాస్ గౌడ్ గంధం రాజు వెల్మల్ నరేందర్ చింత శ్రీనివాస్ గద్దె రవి తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకుల పార్టీ కాదు కార్యకర్తల పార్టీ, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయడం వాళ్ళ ఈ రోజు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ. కోట్లాది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ ముందు దేశం, తర్వాత పార్టీ, చివరికి నేను' అన్న ఆలోచనతో బిజెపి కార్యకర్తలు పార్టీ కోసం పని చేయడం జరుగుతుంది శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై,దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి సమాజంలో చివరి వ్యక్తికి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ఆచరిస్తూ, అటల్ జి, అద్వానీ జి తదితర అగ్రనేతల మార్గదర్శనంలో, అమిత్ షా,జె.పి నడ్డా నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి... నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుకు అభిమానులుకు, మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పొతన్ కార్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, స్రవంతి రెడ్డి, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలు




పులిచెర్ల,ఏప్రిల్ 6 ,(నేటి శుభోదయ):- తిరుపతి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి పాస్ మనోవికాస్ సంస్థలో టిడిపి నాయకులు రెడ్డి ప్రసాద్, నాగరాజు నాయుడు, జగదీష్, భరత్ చౌదరి, షణ్ముగం, మన్యం లోకేష్ దొర, సాయిరాం చౌదరి లు కలసి అన్న ప్రసాద వితరణ చేశారు. నియోజకవర్గంలో టిడిపి నాయకులు పులివర్తి వినీల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు.

# ఆమనగల్లులో బిజెపి ఆవిర్భావ వేడుకలు



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు మున్సిపాలిటీ రాజీవ్ గాంధీ చౌరస్తాలో బిజెపి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 6న ఆమనగల్లు మున్సిపాలిటీ - బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించిన ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి.ఆయన మాట్లాడుతూ బిజెపి దిమ్మెల పై బిజెపి జెండా ఎగురవేసి,ప్రతీ పోలింగ్ బూత్ లో బిజెపి ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలని అంతేకాకుండా ప్రతీ కార్యకర్త తమ ఇంటిపై పార్టీ జెండా ఎగురవేసి,కుటుంబ సమేతంగా ఫోటో తీసుకుని,తమ సోషల్ మీడియా ఖాతాల్లో #BJP4ViksitBharat హ్యాష్ ట్యాగ్ తో పోస్ట్ చేయాలని బిజెపి నాయకులకు,కార్యకర్తలను సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్లు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య,కల్వకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ,నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెక్కల లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్లు కృష్ణ యాదవ్,చెన్నకేశవులు,నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్,కల్వకుర్తి నియోజకవర్గం బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్,ఆమనగల్లు మండలం బీజేవైఎం అధ్యక్షుడు వరికుప్పల శ్రీనివాస్,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బుచ్చయ్య,గోజె ఆనంద్, బాలు నాయక్,ప్రవీణ్,సాయిబాబా,శ్రీనివాస్,విజయ్,ఎర్రవోలు మహేష్,శ్రీశైలం, రాఘవేందర్,సక్రు నాయక్,జంగయ్య,శ్రీను యాదవ్,తోట మల్లేష్ యాదవ్,నరసింహ,ఎల్లయ్య,అంజి బిజెపి నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# వాడ వాడ సీతారాముల కళ్యాణం నిర్వహించిన రామ భక్తులు



దమ్మపేట ప్రతి నిది దొడ్డా వినోద్ **(నేటి శుభోదయ):** శ్రీరామనవమి వేడుకలను దమ్మపేట మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. దమ్మపేట మెయిన్ రోడ్డు లో గల శ్రీ విజయ మహాగణపతి మరియు శ్రీ మట్టి భక్తంజనేయ స్వామి వార్ల ఆలయం నందు ఆలయ స్థానాధిపతి చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి ఆధ్వర్యంలో సీతారాములు వారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తదనంతరం పానకం, ప్రసాదాలను భక్తులకు పంచారు. బాలాజీ దియేటర్ సెంటర్ లో వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా భక్తుల మధ్య జరిగింది. స్వామి వారికీ అమ్మ వారికి భక్తులు తలంబ్రాలు పోసి కళ్యాణంలో పాల్గొన్నారు. తదనంతరం వర్తక సంఘం వారు భక్తులు కి పానకం మరియు ప్రసాదం పంచారు. దమ్మపేట గౌడ బజార్ లో గల షిరిడి సాయిబాబా గుడి లో శ్రీ సీతారాముల వారి కల్యాణాన్ని సామూహిక దంపతులు కళ్యాణం లో కూర్చొని జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు దమ్మపేట గ్రామ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణ అనంతరం పానకం, ప్రసాదాలు పంచారు. బంజారా కాలనీ రాముల వారి మండపం లో శ్రీ సీతారాముల వారి కల్యాణాన్ని వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా జరిపారు. కళ్యాణంలో కూర్చున్న దంపతులు అత్తులూరి సత్యనారాయణ, లక్ష్మీ దంపతులు. కళ్యాణం అనంతరం భక్తులకు పానకం పోసి, అన్నదానం చేశారు. వై.యస్.ఆర్ సెంటర్లో శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. చిన్నంశెట్టి సత్యనారాయణ, సత్యవతి దంపతులు కళ్యాణంలో కూర్చున్నారు. కళ్యాణం అనంతరం నిర్వాహకులు భక్తులకు పానకం పోసి, అన్నదానం చేశారు. అర్బన్ కాలనీ రామాలయం లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు, తదనంతరం ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. మార్కెట్ యార్డ్ రామాలయం రాములవారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కుప్పాల వెంకటేశ్వరరావు, శివాని దంపతులు కళ్యాణం లో కూర్చున్నారు. తదనంతరం నిర్వాహకులు పానకం పోసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణోత్సవాలను తిలకించారు. నిర్వాహకులు ప్రసాదం, పానకం పంపిణీ చేశారు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# ముత్యాలమ్మ ఆలయానికి వెండి కిరీటం వితరణ



పులిచెర్ల,ఏప్రిల్ 6 ,(నేటి శుభోదయ):- రొంపిచర్ల లో స్వయంభూగా వెలసిన శ్రీ ముత్యాలమ్మ కు పుట్టా శిరీష, సంగి నరసింహులు దంపతులు వెండి కిరీటాన్ని ఆదివారం బహుకరించారు. 213 గ్రాములు బరువు కలిగి 27,600 రూపాయలు విలువైన వెండి కిరీటాన్ని ఆలయ పూజారి గుణశేఖర్ కు అందజేశారు. వీరు తిరుపతి జిల్లాలో కార్యదర్శులుగా పనిచేస్తున్నారు. ఆలయ మర్యాదలతో వీరికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిరీష కుటుంబీకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి శిఖర ప్రతిష్ట

### గానుగుమర్ల ఆంజనేయస్వామి ఆలయానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కడ్తాల్(నేటి శుభోదయ): కడ్తాల్ మండల కేంద్రంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం శిఖర ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా,డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సేవ్య నాయక్,మాజీ సర్పంచ్ మోత్యా నాయక్,నాయకులు సక్రు నాయక్,హరి,ముఖేష్,రాకేష్,గోపి,శ్రీకాంత్,రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా సీతారాముల కళ్యాణం



పులిచెర్ల,ఏప్రిల్ 6 ,(నేటి శుభోదయ):- రొంపిచర్లలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. బజారు వీధిలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో సీతారాముల కళ్యాణాన్ని అర్చకులు మునిరాజస్వామి వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. శ్రీరాముల గుడి వీధిలో వెలసిన శ్రీ కోదండ రామాలయంలో భక్తులు పోటెత్తారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని అర్చనలు పూజలు చేశారు. జైశ్రీరామ్, గోవింద నామ స్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## సేవా కార్యక్రమాల్లో ముందుంటాం



పులిచెర్ల,ఏప్రిల్ 6 ,(నేటి శుభోదయ):- పులిచెర్ల మండలం కల్లూరులో ఆదివారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కల్లూరు వాసవి క్లబ్ సీనియర్ నాయకులు మువ్వల చంద్రశేఖర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ముందుంటామని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం వాసవి క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నిర్వాహకులు ఆర్.ఎన్. బాలాజీ. శ్రీధర్. వినయ్, బిఆర్ శేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీకర్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుకు సన్మానం



పులిచెర్ల,ఏప్రిల్ 6 ,(నేటి శుభోదయ): రాష్ట్ర శాసనసభడిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును పుంగనూరు టిడిపి క్షత్రియ సంఘం నాయకులు కలిసి సన్మానించారు. బెంగళూరులో జరుగుతున్న తెలుగు విజ్ఞాన సమితి సదస్సు కుముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాదును బెంగళూరులో పుంగనూరు నియోజకవర్గ టిడిపి క్షత్రియ సంఘం నాయకులు లక్ష్మణ రాజు, పత్తి రాజు, సుదర్శన రాజు,పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్షత్రియ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.

## జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన గర్నిమిట్ట



పులిచెర్ల,ఏప్రిల్ 6 ,(నేటి శుభోదయ): - అన్నమయ్య, కంభంవారిపల్లి వద్ద గర్నిమిట్ట గ్రామ దేవత శ్రీ యల్లమ్మ తల్లి పాదాల చెంత నుండి మొట్టమొదటిసారిగా శ్రీరామనవమి సందర్భంగా సమరత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర ఘనంగా ప్రారంభించబడింది.ఈ శోభాయాత్ర గ్రామ భక్తుల సమూహం "జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగుతూ, శ్రీ యల్లమ్మ తల్లి ఆలయం నుంచి ప్రారంభమై నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ శివాలయం వరకు శ్రద్ధాభక్తులతో సాగింది.ఈ సందర్భంలో పాల్గొన్న భక్తులు శ్రీరాముని మహిమలను, ఆయన జీవన విధానాన్ని స్మరించుకుంటూ, హిందూ ధర్మాన్ని ఆదర్శంగా అనుసరించాల్సిన అవసరాన్ని హృదయపూర్వకంగా వివరించారు. "స్వధర్మే నిధనం శ్రేయః, పరధర్మో భయావహః" అనే గీతా వాక్యాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి ఒక్కరు తన తన ధర్మాన్ని పాటిస్తూ జీవించాలన్న సందేశాన్ని అందించారు.శోభాయాత్ర గర్నిమిట్ట గ్రామంలోని యల్లమ్మ తల్లి దేవాలయం నుండి ప్రారంభమై, కంభం వారి పల్లి మీదుగా మండల రెవిన్యూ కార్యాలయం వరకు కొనసాగింది. అక్కడి నుంచి బలిజపల్లి గ్రామంలోని శ్రీరామాలయాన్ని దర్శించుకొని, చివరగా నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ శివాలయం వద్ద ముగిసింది.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు సమరత ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శ్రీరాముని పట్ల తమ భక్తిని చాటారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం

### -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని నేటిశుభోదయం ): ఈ నెల 7వ తేదీ సోమవారం కృష్ణాజిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన నాగరాజ ప్రసాద్



పులిచెర్ల,ఏప్రిల్ 6,(నేటి శుభోదయ): తిరుపతిలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులిచెర్ల మండలంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎవరు అధైర్య పడవలసిన పరిస్థితి వద్దని అన్నారు.

# ఘనంగా శ్రీ సాయి ట్యుటోరియల్ 15వ వార్షికోత్సవం

### విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు శిక్షణ సంస్థలు ఎంతో ఉపయోగపడతాయి. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. నామమాత్రం రుసుముతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. భాను గౌడ్.





రాజేంద్రనగర్ : ఏప్రిల్ 6 ( నేటి శుభోదయ ప్రతినిధి): విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు బోధన, శిక్షణ సంస్థలు ఎంతో ఉపయోగపడతాయని రాజేంద్రనగర్



ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో జరిగిన శ్రీ సాయి ట్యుటోరియల్ 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి దిశా నిర్దేశం చేస్తూ భావి భారత పౌరులు గా తీర్చిదిద్దేందుకు ఇలాంటి శిక్షణ సంస్థలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రధానంగా మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలో అత్యధికంగా పేదలు ఉండే బాబుల్ రెడ్డి నగర్, బృందావన్ కాలనీ, మైలార్ దేవుపల్లి ప్రాంతాలకు చెందిన విద్యార్థులు శ్రీ సాయి ట్యుటోరియల్ లో శిక్షణ పొంది రాణిస్తున్నారని అన్నారు. నామ మాత్రం ఫీజులు తీసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎంతో సంతోషకరమని శ్రీ సాయి ట్యుటోరియల్ యాజమాన్యాని అభినందించారు. నేటి సమాజం లో







కొందరు ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలు నడుపుతున్నారని విధ్యను సేవా మార్గంలో నడపాలని సూచించారు. డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ, చిన్న చిన్న ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు రాణిస్తున్నారని.... అందుకు శ్రీ సాయి ట్యుటోరియల్ లాంటి శిక్షణ, బోధన సంస్థలో రాణిస్తున్న విద్యార్థులే నిదర్శనమని అన్నారు. అది నా డివిజన్లో ఉండడం ఎంతో సంతోషకరమని అన్నారు. పేద విద్యార్థులకు చేయూతనిచ్చే విద్యాసంస్థలకు ప్రజా ప్రతినిధులుగా మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సూచించారు. అంతకుముందు శ్రీ సాయి ట్యుటోరియల్ యజమాని భాను గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలను వేదిక పైకి ఆహ్వానించి శాలువాలతో




సన్మానించారు. అనంతరం విద్యార్థుల చేత పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాటలు పాడుతూ... ఆటలాడుతూ.... వివిధ వేషధారణతో తల్లిదండ్రులతోపాటు అతిథులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్యుటోరియల్ సిబ్బందితోపాటు కాంగ్రెస్ నాయకులు ప్రేమగౌడ్, గట్టయ్య, ధనుంజయ్, బిఆర్ఎస్ యువ నాయకులు రాము యాదవ్, బీజేపీ నాయకులు రావుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముడు నడిచిన మార్గం సర్వ మానవాళికి ఆదర్శనీయం

### ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు

### అపర భద్రాద్రి మోటూరు శ్రీ సీతారామస్వామికిప్రత్యేక పూజలు చేసిన కూటమి నేతలు



గుడివాడ, ఏప్రిల్ 6 (అజయ్ నారగాని, నేటి శుభోదయం): శ్రీరామచంద్రమూర్తి నడిచిన మార్గం సర్వ మానవాళికి ఆదర్శనీయమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్ రావు అన్నారు. అపర భద్రాద్రిగా పేరొందిన గుడివాడ మండలంలోని శ్రీరామాలయంలో శ్రీరామనవమి కల్యాణ వేడుకల్లో పార్టీ నేతలతో కలిసి రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా గుడివాడ పట్టణం మందపాడులోని కోదండ రామాలయం,బేతవోలు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి దేవస్థానం,కాకర్లవీధి రామాలయం, రాజేంద్రనగర్ భక్త బృందం ఆధ్వర్యంలో టీడీపీ కళ్యాణమండపంలో జరిగిన వేడుకల్లో రావి మరియు టిడిపి నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు. అనంతరం అపర భద్రాద్రిగా పేరుగాంచిన మోటూరు శ్రీ సీతారామ స్వామి వారి దేవాలయంలో జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు రావి వెంకటేశ్వరరావు మరియు టిడిపి నేతలను సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీరామనవమి పర్వదిన వేడుకలు ఎంతో వైభవంగా జరగడం సంతోషకరమని రావి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. కన్నుల పండుగగా జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకలను తిలకించడం అదృష్టమని నాయకులు పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. శ్రీరామనవమి పర్వదిన వేడుకల్లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి,ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, వెనిగండ్ల రామకృష్ణ, ఉత్సవ కమిటీల పెద్దలు, ఆయా వార్డుల టిడిపి నేతలు, మోటూరు శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంగమ నాయుడు కాలనీలో శ్రీరామనవమి వేడుకలు



యాడికి ఏప్రిల్ 06 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ



తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో గల వెంగమనాయుడు కాలని యందు వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి గుడియందు శ్రీరామ నవమి ని పురస్కరించుకోని పంచ ముఖ ఆంజనేయ స్వామికి వివిధ పూలతో అలంకరించడం జరిగింది. ఉదయం నుంచి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పంచామృతాలతో, అభిషేక, అర్చనలు చేసారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు దేశవ్యాప్తంగా ప్రజలు ఆ సీతా రాముని ఆశీస్సులతో సుఖ సంతోషలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటి వారు అన్న దాన కార్యక్రమ ఏర్పటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. భక్తులు ఆలయ కమిటి వారు పాల్గొనడం జరిగింది..

## కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం



పులిచెర్ల,ఏప్రిల్ 6 ,(నేటి శుభోదయ):- మండలంలోని మతుకువారిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరిగాయి. గ్రామంలో వెలసిన శ్రీ సీతారాముల ఆలయంలో సీతారామ కళ్యాణం అర్చకులు వైభవంగా జరిపారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. జైశ్రీరామ్, గోవింద నామ స్మరణ చేస్తూ భక్తులు స్వామి వారిని దర్శించుకొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## పేద ప్రజల గుండెల్లో ప్రేమతో వికసిస్తున్న కమలం పార్టీ

### కేశంపేట మండల ప్రజలకు 45 ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన -మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక.



కేశంపేట(నేటి శుభోదయ): భారతీయ జనతా పార్టీ 45 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో పార్టీ జెండాలను ఎగురవేసి పార్టీ స్థాపించిన పెద్దలను గుర్తు చేసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ..1980 లో పార్టీ ఏర్పడి అతి తక్కువ సమయంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి దేశం, ధర్మం, అభివృద్ధి అనే మూడు అంశాలతో దేశాన్ని ప్రపంచ శక్తివంతమైన దేశాల్లో భారత్ ఒకటి భారతదేశాన్ని శక్తివంతంగా తయారుచేసిన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల బిజెపి మాజీ అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్, సట్లపల్లి మహేష్ మాల్తుంకర్ శివాజీ రావుల శ్రీనివాస్ బాయి గడ్డ అయిలయ్య, రోల్లు రమేష్,చౌడం శ్రీనివాస్, కమలేకర్ వెంకటేశ్వర్ జి,పోతర్ల రవీందర్, షాపురం శ్రీకాంత్,రావుల రాకేష్,మహేందర్ జ కందూరు యాదగిరి, రోల్లు శ్రీకాంత్,నీల రమేష్,జంగా అజయ్, రావుల నాని,ప్రశాంత్ గౌడ్,అవినాష్, తిరుమణి శివ గౌడ్, వడ్డే కుమార్, బోదునం పల్లి శేఖర్, పిప్పళ్ల పాండు,పగిడిపాల కోటి, మరియూ అన్ని గ్రామాల్లోని ముఖ్య కార్యకర్తలు పాల్న్నారు.



## ఘనంగా ఆరిఫ్ గారి జన్మదిన వేడుకలు



తలకొండపల్లి (నేటి శుభోదయ): తలకొండపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముఖ్య అతిథులుగా పాల్గొని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, యూత్ కాంగ్రెస్ తాలూకా జర్నల్ సెక్రెటరీ కాటిక నరేష్ ముదిరాజ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, మాజీ



# రాష్ట్ర మంత్రులకు పాలాభిషేకం

### సన్న బియ్యం పంపిణీ తో పేదల ఇంటిలో పండుగ

### గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ ( చేరాల రవీందర్, మంథని ఆర్ సీ)



మంథని, ఏప్రిల్-06 **(నేటి శుభోదయ):** మంథని మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశ చరిత్రలోనే కానీ విని ఎరగని రీతిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెరవేనా లింగయ్య, ఎంపిటిసి పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అజీమ్ ఖాన్,ఎస్సి సెల్ మండల్ ఉపాధ్యక్షులు ఆర్లనారాయణ, కిసాన్ సెల్ మండల్ అధ్యక్షులు అర్ధం సది, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జంజర్ల శైలేందర్,యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాదారపు నితీష్, మంథని శ్రీనివాస్,తాజా వార్డు సభ్యులు నల్ల శేఖర్, , కిసాన్ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు, నాంపల్లి సతీష్, సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ పంచిక దేవేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బూడిద రమేష్, బండి మహేష్ నారాయణ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నిర్దవెళ్లిలో ట్రాక్టర్ రివర్స్ పోటీల విజేతలకు

# బహుమతులు ప్రధానం





కేశంపేట(నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని నిడదవెల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వారు పాల్గొన్నారు. మొదటి బహుమతి విజేత ఎస్డీ రాహుప్ కి కొత్త రమేష్, ద్వితీయ బహుమతి విజేత కొండెటిపల్లి నరసింహ కి సిల్వేరు మల్లయ్య చేతులు మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్స్ బృందం గుత్తి వెంకటేష్, బూర్గుల మహేష్, పిన్నమోని రాము, ఎర్గమోని శేఖర్, ఎర్గమోని చెందు లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి కాలనీలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**(నేటి శుభోదయ):** ఏప్రిల్ 06 శేరి లింగంపల్లి ప్రతినిధి: కొండాపూర్ డివిజన్ రాజరాజేశ్వరి కాలనీ రాఘవేంద్ర కాలనీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్ అలాగే రాజరాజేశ్వరి కాలనీ కమిటీ సభ్యులు కార్పొరేటర్ కు శాలువా తో సన్మానించారు అలాగే భక్తులు బారి సంఖ్యలో పాల్గొని సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అర్చకులు మీడియాతో మాట్లాడుతూ రాఘవేంద్ర రాజరాజేశ్వరి కాలనీ కమిటీ ఏర్పడి 12 సంవత్సరాలయింది ఆరోజు నుంచి ఈరోజు వరకు రాజరాజేశ్వరి మండపంలో సీతారాముల కళ్యాణం జరుపుకుంటున్నాము అలాగే కమిటీ సభ్యుల ప్రోత్సాహంతో వచ్చే సంవత్సరం కూడా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తామని ఆ సీతారాముల వారి ఆశీస్సులు ఉండాలని అన్నారు

## ధన్వాడ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

### ఐటి మంత్రి శ్రీధర్ బాబు -శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు





మంథని, ఏప్రిల్ -06( నేటిశుభోదయ దినపత్రిక): మంథని నియోజకవర్గం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని తన స్వస్థలం ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సోదరుడైన దుద్దిళ్ళ శ్రీను బాబు తో కలిసి పాల్గొని కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. ముందుగా మంత్రి స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం అర్చకులు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సోదరుడైన దుద్దిళ్ళ శ్రీను బాబు కు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రజలందరిపై శ్రీ సీతారాముల కృప కటాక్షాలు ఉండాలంటూ రాష్ట్రం,దేశం, సుభిక్షం ఉండాలని పాడి పంటలు సమృద్ధి గా పండాలని శ్రీ సీతారాముల స్వామివారిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ గ్రామ ప్రజలు,పరిసర ప్రాంతాల భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వెల్జాల్ లోఆరిఫ్ జన్మదిన వేడుకలు




తలకొండపల్లి**(నేటి శుభోదయ):** తలకొండపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ జన్మదిన వేడుకలు వెల్జాల్ గ్రామ యువకులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తిరుమణి రాఘవేందర్ గట్టు ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర ఆరిఫ్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కాట్ చేసి జన్మదిన వేడుకలు జరుపలుకున్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ ముదిరాజ్, రాజుగుప్త, రాఘవేందర్,గౌడ్, శ్రీశైలం గౌడ్, చిన్నకేశవులు, స్వామి, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### పెద్దపల్లి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి

### ( చేరాలరవీందర్, మంథని ఆర్ సీ)




మంథని, ఏప్రిల్-06( నేటి శుభోదయ దినపత్రిక): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని పట్టణ కేంద్రం లోని గాంధీ చౌరస్తా లో బీజేపీ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్స్ పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు అనంతరం భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ..... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని శరవేగంగా అభివృద్ధి బాటలో నడిపిస్తూ ఆర్థిక రంగంలో ప్రపంచ స్థాయిలో మూడవ స్థానానికి తీసుకుపోతున్నారని దేశ యువతలో నైపుణ్యాన్ని శాస్త్రీయతను పెంచుతు దేశాన్ని విశ్వగురు గా మార్చడంలో అహర్నిశలు పనిచేస్తు దేశాన్ని పట్టిపీడిస్తున్న అనేక ప్రధాన సమస్యలను ఆర్టికల్ 370 , సిఏఏ , వాక్ఫ్ బిల్లు , త్రిపుల్ తలాక్ అయోధ్యశ్రీ రామ మందిరం నిర్మాణం లాంటి వాటిని సాహసోపేత నిర్ణయాలతో పరిష్కరించడం జరిగింది. కులం మతం తేడా లేకుండా " సబ్కా సాత్ సబ్కా విశ్వాస్ " అంటూ



రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేస్తూ భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన చేస్తున్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంకా అనేక కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లే విధంగా బిజెపి పరిపాలన కొనసాగుతుంది. అనేక సంక్షేమ పథకాలు పీఎం కిసాన్ పథకం,ఆయుష్మాన్ భారత్, పిఎం విశ్వకర్మ యోజన, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలో కొత్త పెట్టుబడులకు రుణాలు అందించడంతో పాటు కరోనా వచ్చిన సమయంలో తెలంగాణలో ఐదు కిలోల రేషన్ కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది . గరీబ్ కళ్యాణ్ యోజన లో భాగంగా తెలంగాణ ప్రజానీకానికి సన్న బియ్యం రేషన్ ఇవ్వడానికి కేంద్రం 75% బడ్జెట్ కేటాయిస్తే రాష్ట్రం కేవలం 25% బడ్జెట్ కేటాయించి తెలంగాణ ప్రజానీకానికి సన్న బియ్యం తో రేషన్ పూర్తిగా మా ప్రభుత్వమే ఇస్తుందంటూ చెప్పుకోవడం సమంజసం కాదని అన్నారు. మంథని ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందివ్వడానికి పోచమ్మ వాడలో ఏర్పాటు చేస్తున్న అమృత్ 2.0 పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 13 కోట్ల బడ్జెట్ నుంచి వాటర్ ట్యాంక్ నిర్మాణం జరుగుతుంది అని తెలిపారు. మంథని ప్రజల తరఫున భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామంటూ చెప్పడం జరిగింది.అనంతరం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభివాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్,జిల్లా మాజీ అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతి కుమార్,అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్,పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్, కమాన్పూర్ మండలం ఇంచార్జ్ చిలువేరి సతీష్,మండల ఉపాధ్యక్షులు రేపాక శంకర్ మంథని పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ ,ఎడ్ల సాగర్,నరమళ్ల కృష్ణ,వేల్పుల సత్యం,ఎల్కా సదానందం,దాసరి శ్రవణ్, సీనియర్ నాయకులు బొల్లంపల్లి లక్ష్మణ్ ,నాయకులు వోడ్నాల శ్రీనివాస్,పార్వతీ విష్ణు,వొజ్జల మురళి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్





మంథని, ఏప్రిల్ -06 ( నేటి శుభోదయ ): మంథని నియోజకవర్గంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆయా ఆలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మంథని మున్సిపల్ పరిధిలోని హనుమాన్నగర్, శ్రీరామ్ నగర్ , మంథని మండలం మైదుపల్లి గ్రామంలో, ముత్తారం మండలం లక్కారం గ్రామంలో, రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామాల్లోని హనుమాన్, కోదండ రామాలయాల్లో సీతారాముల కళ్యాణం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించారు.

## కోటగట్టు సీతారామచంద్రస్వామి

## కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు

### దంపతులు ఇటికాల వెంకటరెడ్డి సుజాత కుటుంబ సభ్యులు

### చింతపట్ల గ్రామంలో సీతారామ కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 6 ( నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో సీతారాముల కళ్యాణం





ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవంలో ఇటికాల వెంకట్ రెడ్డి సుజాత ఇటుకల సందీప్ రెడ్డి పావని కుటుంబ సభ్యులు గొట్టం అశోక రెడ్డి అరుణ దంపతులు కోటగట్టు సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని కన్నుల పండుగగా స్వామివారి కల్యాణాన్ని జరిపించారు కళ్యాణానికి తరలివచ్చిన భక్త జనానికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించడానికి తరలివచ్చారు మహిళల సందడి సీతమ్మ వారి కళ్యాణానికి మహిళల యొక్క సందడి కన్నుల పండుగ చూశారు ఈ కార్యక్రమంలో చింతపట్ల గ్రామంలో ఉన్న యువకులు పెద్ద ఎత్తున కళ్యాణానికి హాజరయ్యారు అదేవిధంగా దేవాదాయ కమిటీ సభ్యులు అందరూ కూడా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు

# సీతారాముల కల్యాణం.. కమనీయం



కేశంపేట(నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు.ఈ సందర్భంగా కాకునూర్ గ్రామంలో వేకువ జాబు నుంచి శ్రీ సీతారామాంజనేయ దేవాలయంలో విశేష పూజలు





నిర్వహించారు.కల్యాణ మండపంలో సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి.. రాముల వారితో సీత మెడలో తాళి కట్టించారు. ఈ కమనీయమైన వేడుకను చూసి భక్తులు తరించిపోయారు. భారీగా తరలివచ్చిన భక్తుల సాక్షిగా అర్చకులు సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువుగా జరిపించారు. కళ్యాణం అనంతరం సింగిడి మల్లారెడ్డి దంపతులు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్ లో ఘనంగా

## శివ పంచాయతన దేవాలయం మూడవ వార్షికోత్సవం

### ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సం

### వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు





రాజేంద్రనగర్, 6 ఏప్రిల్ **(నేటి శుభోదయ):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ శ్రీ శివ పంచాయతన స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచి దేవత మూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించి... వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. దేవతమూర్తుల అలంకరణ అనంతరం హోమం, పూర్ణాహుతి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గద్దె కృష్ణ మాట్లాడుతూ....స్వామికి అర్చనా, అభిషేకాలు, హోమం చేయడం జరిగిందని కావున భగవంతుడు మరియు గ్రామస్తులందరినీ ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూడాలని, కాలనీ ప్రజలందరూ అభివృద్ధి చెందుతూ ఐక్యంగా ఉండాలని అన్నారు. పూజ కార్యక్రమాలలో గద్దె యాదగిరి, పగిడిమర్రి సూర్యనారాయణ, తిరునగర్ గోపాల్, వర్కాల చందు, మునగపాటి విష్ణు, కోటా శ్యామ్, కైర కొండా శంకర్, కోట పవన్, భాస్కర్, మల్లేష్, మధు గౌడ్, ధనంజయ్, నవీన్,చింటూ రెడ్డి, అరుణ్ రెడ్డి, శివా, శశిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఘనంగా సీతారాముల కళ్యాణం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇవాళ జరిగిన సీతారాముల వివాహ వేడుకను భక్తులు కనులారా వీక్షించి, తన్మయత్వం పొందారు. ఏటా కాలనీ వాసులమంతా కుల, మతాలకు అతీతంగా కల్యాణోత్సవం జరుపుకుంటామని అసోసియేషన్ సభ్యులు ? తెలిపారు.



## యాడికిలో అంబరాన్ని అంటిన శ్రీరామనవమి వేడుకలు



యాడికి ఏప్రిల్ 06 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): జగమంతా మెచ్చే శ్రీరామనవమి వేడుకలు యాడికి మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం సాయంత్రం నుంచే శ్రీరాముని ఆలయాలు, ఆంజనేయస్వామి ఆలయాలు రంగురంగుల పూల వల్లులతో, విద్యుత్ దీపాల అలంకరణలతో అందంగా ముస్తాబు చేయడం జరిగింది. ఆదివారం ఉదయం ఆలయాలలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. చింతవనం ఆంజనేయస్వామి మరియు కోన రోడ్డు లోని ఆంజనేయ స్వామి గుడి, హాస్పిటల్ కాలనీలోని శ్రీరాముల గుడి, తదితర ఆలయాలలో శ్రీరాముని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఆలయాలలో జరిగిన పూజ కార్యక్రమాలలో మండల తెలుగుదేశం నాయకులు , వైసిపి నాయకులు పాల్గొనడం జరిగింది. హాస్పిటల్ కాలనీలోని శ్రీరాముని ఆలయం వద్ద నుంచి యాడికి పురవీధులలో సాయంత్రం కోలాటంతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. పిల్లలతో నిర్వహించిన కోలాట ప్రదర్శన గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. కొండకింద వీధిలోని రామస్వామి గుడి వద్ద కూడా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గుడి వద్ద నుంచి పురవీధులలో స్వామివారిని రథంలో ఊరేగింపు నిర్వహించారు. మండలంలోని పలు ఆలయాల వద్ద జరిగిన కార్యక్రమాలలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.





## గ్రూప్ సాధించిన విద్యార్థులను సత్కరించిన శ్రీ వైద్య ఫౌండేషన్.

### ప్రతిభావంతులే భవిష్యత్తుకు స్ఫూర్తి

### డాక్టర్ బుద్ధర్తి సతీష్ కుమార్ ( చేరాల రవీందర్, మంథని ఆర్ సీ)



మంథని, ఏప్రిల్ -06( నేటిశుభోదయ దినపత్రిక): ఇటీవల గ్రూప్ పరీక్షలలో ర్యాంకులు సాధించిన పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతానికి చెందిన విజేతలను శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ బుద్ధర్తి సతీష్ కుమార్ ఆదివారం ఘనంగా సత్కరించారు.మంథని మండలం ఖాన్ సాయిపేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ ర్యాంకు, మల్టి జోనల్ 1 స్థాయిలో 64వ ర్యాంకు సాధించడం అభినందనీయం అని అన్నారు. "ముత్తారం మండలం" సీతంపేట గ్రామానికి చెందిన గంట మహేష్ గౌడ్ గ్రూప్ 2 లో రాష్ట్ర వ్యాప్తంగా 143 ర్యాంక్ సాధించడం అభినందనీయం అని చైర్మన్ డాక్టర్ సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పటేల్ ఐ కేర్ ఆస్పత్రి ఆవరణలో ప్రతిభావంతులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



జక్కుల అరుణ్ కుమార్ తల్లిదండ్రులు మల్లేశ్వరి - లక్ష్మీ నారాయణ దంపతులను అభినందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్ తో పాటు డాక్టర్ ఓర్సా రాజా, కుడుదుల రంజిత్ పటేల్, కుడుదుల సంతోష్, భీముని బాపు గౌడ్, పుప్పాల సతీష్, మెడగొని వెంకటేష్ గౌడ్, తాటి అజయ్, నార్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## డొంకేశ్వర్ లో అంగరంగ వైభవంగా

## శ్రీరామనవమి, రథోత్సవ వేడుకలు





**(నేటి శుభోదయ):** జిల్లా ప్రతినిధి: చిలుక విజయ్ కుమార్: శ్రీ సీతా రాముల కళ్యాణం చూసిన, విన్న వారి జన్మ ధన్యం అవుతుందని,నిత్య నూతనంగా ఉండే పరమాత్మని పట్టుకుంటే మనిషి జన్మకి సార్ధకత లభిస్తుందని వేద పండితులు పాండురంగాచార్యులు ప్రవచనం చేశారు. భక్తితో ఏ పూజ చేసిన బాగావంతుని వరకు వెళ్తుంది అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి వేడుకలను ఘనంగా నర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.సాయంత్రం శ్రీ సీతారాముల మూర్తులను రతంలో కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహించారు ఈ ఊరేగింపు లో శ్రీ రామ, హనుమాన్ మాల స్వాములు,గ్రామ అభివృద్ధి కమిటీ మరియు మహిళలు హారతులతో ముందుండి నడిచారు.





చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అన్నదానం, రథోత్సవంలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యం నిర్వహించగా శ్రీరామ యూత్ సభ్యులు మంచినీటి సరఫరా చేశారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు యువకులు , మహిళలు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## యాడికి గ్రామంలో రాతి దూలం లాగుడు పోటీలు



యాడికి ఏప్రిల్ 06 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయం తెలుగు దినపత్రిక ): శ్రీరామ నవమి సందర్భంగా యాడికి మండలంలో ఆదివారం రాతిదూలం పోటీలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను హై స్కూల్ గ్రౌండ్ వద్ద నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం ఎనిమిది జతల కాడిలు పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతి పెద్దపేట గ్రామానికి చెందిన కే చెన్నారెడ్డి కాడి , రెండవ బహుమతి కాడి వీరన్నపల్లి గ్రామానికి చెందిన చల్లా వెంకట రాముడు కాడి,మూడో బహుమతి వీరన్నపల్లి గ్రామానికి చెందిన వగ్రా





నాగరాజు కాడి, నాలుగవ బహుమతి రామన్న గుడిసెలు గ్రామానికి చెందిన ఎస్.రామకృష్ణారెడ్డి కాడి గెలుపొందాయి.గెలుపొందిన కాడి యజమానులకు దాతలు మొదటి బహుమతి దాత యాడికి మండల వైసీపీ సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు అన్నగారు 20,000 రూపాయలు, రెండవ బహుమతి దాత కీ"శే" బెలుం రాముడు మరియు తోట దేవేందర్ రెడ్డి15,000 రూపాయలు,మూడవ బహుమతి దాత చందగానిధ్రువ నారాయణ10,000 రూపాయలు , నాలుగవ బహుమతి దాత గుండా నారాయణస్వామి(విశాలాక్షి ఖాదీ బండార్)5,000 రూపాయలు బహుమతి



అందజేయడం జరిగింది.మిగతా నాలుగు కాడి లకు గాను కన్సలేషన్ బహుమతి గా ప్రతి కాడికి 1,000రూపాయలు దాత కీ"శె"బాల రాజేష్ కుమార్ (రాజు) జ్ఞాపకార్థం కాడి యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు , నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## కుంగ్-పూ నేర్చుకోవడంతో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది.

### ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ ( పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజు )



పెద్దపల్లి /ధర్మారం, ఏప్రిల్-06( నేటిశుభోదయ దినపత్రిక): కుంగ్-పూ నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందడంతోపాటు,ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ధర్మారంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ -పూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ....ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు,ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరు మార్షల్ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. కుంగ్ - పూ నేర్చుకోవడం వల్ల దేహ దారుఢ్యంతోపాటు,ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.ఈసందర్భంగా 120 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రుప్లా నాయక్,డ్రాగన్ స్వార్డ్ కుంగ్ - పూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,జనరల్ సెక్రెటరీ కస్తూరి ప్రవీణ్,సీనియర్ మాస్టర్లు,శ్రీనివాస్,హరికృష్ణ, ప్రసాద్,చందు,లింగంపల్లి రమేష్,వెంకటస్వామి విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో సీతారాముల కళ్యాణం

### ఆ శ్రీరామచంద్రుడి చల్లని చూపులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరికలు

### శ్రీరామచంద్రుడు సదా దయ కురిపించాలని భక్తుల విశ్వాసం



తలకొండపల్లి**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాసమూర్తి అయ్యగారి మంత్రోచ్ఛరణతో సూరి చెట్టి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు, శివ విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు,



భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీనివాసులు గౌడ్ కుటుంబ సభ్యులు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. అనంతరం వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. ఆ శ్రీరామచంద్రుడి చల్లని చూపులు మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ,శ్రీరామచంద్రుడు మీపై సదా దయ కురిపించాలని,ఈ శ్రీరామనవమి మీ జీవితంలో సకల శుభాలు తేవాలని కోరుకుంటూ.ఈ శ్రీరామనవమి మీరు తలపెట్టిన ప్రతి పనిలోనూ విజయం సాధించేలా చేయాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీ నాయకులు,మహిళలు,యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ - బీజేవైఎం ఆధ్వర్యంలో..

## బీజేపీ పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఘనంగా బీజేపీ పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### నమ్మిన సిద్ధాంతం కోసం, కష్టపడి పని చేస్తూ, ప్రాణ త్యాగం చేసిన కార్యకర్తలకు పాదాభి వందనాలు -బిజెపి, బీజేవైఎం నాయకులు



తలకొండపల్లి**(నేటి శుభోదయ):** తలకొండపల్లి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.బీజేపీ మండల అధ్యక్షులు రవి గౌడ్ మాట్లాడుతూ..బీజేపీ పార్టీ 6-04-1980 సం,, అటల్ బిహారి వాజ్ పై, లాల్ కృష్ణ అద్వానీ ఏర్పాటు చేసి కేవలం రెండు పార్లమెంట్ స్థానాలను నుండి నేడు దేశాన్ని పాలించే స్థాయినికి ఎదిగి, ఎక్కువ రాష్టాలలో అధికారలో ఉండి,ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కల్గిన పార్టిగా ఎదుగడానికి కృషి చేస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం, కష్టపడి పని చేస్తూ, ప్రాణ త్యాగం చేసిన కార్యకర్తలకు పాదాభి వందనాలు తెలుపుతూ, వారిని స్మరిస్తూన్నాము.భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చారిత్రాత్మక నిర్ణయాలతో దేశం అభివృద్ధి చెందుతుందని కొనియాడారు, దేశంలోని కోట్ల మంది ప్రజల ఆశీర్వాదం బీజేపీకి ఉంది. తెలియజేసారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రవి గౌడ్, జిల్లా నాయకులు శానమోని పాండు,పెరుమాళ్ళ రాజు, యువమోర్చ రాష్ట్ర నాయకులు నీలకంఠ పాండు, బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి హరికాంత్,శాంతకుమారి యాదయ్య,నర్సింహా, బీజేవైఎం నాయకులు కటికల శ్రీశైలం యాదవ్, ఇసరి బాలకృష్ణ, బూత్ అధ్యక్షులు తుమ్మ శ్రీను,దుగ్గపురం బాలకృష్ణ,పుట్ట నాగరాజు, వెంకటేష్ నాయక్,నూకం మహేష్ చెన్నయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద ఇంట్లో రామగుండము శాసన సభ్యుడు భోజనం

### రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ( చేరారవీందర్, మంథని ఆర్ సీ)



మంథని/ రామగుండం, ఏప్రిల్ -06( నేటిశుభోదయ దినపత్రిక): పెద్దపల్లి జిల్లా రామగుండము శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్థానిక 41వ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేశారు. వారి కష్టసుఖాల గురించి అడిగి తెలుసు కున్నారు. సన్నబియ్యం లబ్ధిదారుల కుటుంబంతో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే.లబ్ధి దారు కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యురాలు తులసమ్మను ఆరా తీశారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని స్వప్నమ్మ సమాధానమిచ్చింది. ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేసింది. 200 యూనిట్స్ ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలు అందుతున్నాయా అని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరా తీశారు. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతో ఉపయోగ పడుతుందని స్వప్నమ్మ సంతోషం వ్యక్తం చేసింది. దేశంలోనే తొలిసారి తెలంగాణ రాష్ట్ర%శీ% రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉగాది సందర్భంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉగాది సందర్భంగా హుజూ ర్నగర్లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ స్కీమ్ను ప్రారంభించారు. పది మంది లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సభా వేదికపైన సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ పథకం కింద రేషన్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు ఫజల్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు కమ్మగిరి సంపత్,సీనియర్ నాయకురాలు ఉమారాణి,మాజీ కౌన్సిలర్ దేవకర్ణ,ఖమర్,దద్దు,నిషత్,శ్రీనివాస్ నారాయణ,డాక్టర్ సదానందం,వనజ,అభిలాష,రాజేశం,డివిజన్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్




రాజేంద్రనగర్**(నేటి శుభోదయ):** ఫ్రెండ్స్ క్రికెట్ అసోసియేషన్ పేరుతో టోర్నమెంట్ నిర్వహిస్తున్న జర్నలిస్టులు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు సైతం ఆటల పోటీలు రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ స్టేడియంలో పోటీల నిర్వహణ ఫ్రెండ్స్ క్రికెట్ అసోసియేషన్ రాజేంద్రనగర్ జర్నలిస్టు ల ఆద్వర్యంలో ఈ నెల 7వ తేది సోమవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. మహిళల కు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ ఆటలతో పాటు చిన్నారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా సీనియర్ పాత్రికేయులు మ్యాడం మధుసూదన్, మురళీధర్ అమరనాథ్ లు సినీ యాక్టర్ 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ మరియు కోర్టు



సినిమా డాడీ శుభోదయం సుబ్బారావు వ్యవహరిస్తున్నారు. క్యాప్టెన్ లు గా యు. శ్రీకాంత్, వర్కాల చందు లు ఉన్నారు. పోటీల నిర్వహణ కు పాత్రికేయులు మేకల దామోదర్ రెడ్డి, బచ్చు అంజయ్య గుప్తా, కరుణాకర్, ఎ . భీమయ్య, ఎం ప్రేమ్ రాజ్, బుడిగెల బాబూరావు , ఎం బాలసుబ్రమణ్యం, గద్దె యాదగిరి, సుదర్శన్ గౌడ్ ఎక్కువ మొత్తం లో సహకరించారు. మిగతా సభ్యులు అందరు భాగస్వామ్యం వహించారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్



(నేటి శుభోదయ)పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి :రామగిరి -07: రామగిరి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం మండల అధ్యక్షుడు జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన బిజెపి పార్టీ ఆవిర్భవించబడిందని నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. కేవలం దేశం కోసం ధర్మం కోసం మరియు హిందు సంరక్షణే ధ్యేయంగా బిజెపి పార్టీ పనిచేస్తుందని అదేవిదంగా ముందు దేశం తర్వాత పార్టీ చివరగా వ్యతిగతం అనే సిద్ధాంతంతో పార్టీ ముందుకెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. కేవలం రెండు ఎంపీ సీట్లతో మొదలైన పార్టీ ప్రస్థానం నేడు వరసగా మూడుసార్లు దేశాన్ని పాలిస్తుందంటే ఈ పార్టీ యొక్క గొప్పతనం ఏంటో ప్రజలు అర్థం చేసుకున్నారని ఆయన చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను ఇప్పుడు మోడీ ప్రభుత్వం సవరించుకుంటూ వస్తుందని అందులో ఆర్టికల్ 370 మరియు త్రిపుల్ తలాక్ అయోధ్య రామ నిర్మాణం, సిఏఏ చట్టం ఇప్పుడు వాక్ఫ్ బోర్డ్ ఉన్నాయన్నారు. దేశ ప్రయోజనాల మరియు దేశ ప్రజల శ్రేయస్సుకోసం ఎంతటి కఠిన నిర్ణయాలకైనా మోడీ ప్రభుత్వం వెనుకాడబోదని దేశ ప్రజలు గ్రహించారాని ఇంకా రానున్న రోజుల్లో ఇలాంటి నిర్ణయాలు ఇంకెన్నో చూడబోతామని చెప్పుకొచ్చారు. నాడు ఎక్కడో ఉన్న భారతదేశాన్ని నేడు ఐదవ అగ్రగామి దేశంగా ముందు వరసలోకి తీసుకువచ్చిన ఘనత ప్రధాని నరేంద్రునికే దక్కుతుందన్నారు. ఇప్పుడు తెలంగాణలో కూడా బిజెపి పార్టీ ప్రతిష్టంగా ఏర్పడిందని రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యామ్నాయం బిజెపినే అని రానున్న స్థానిక ఎన్నికల్లో మరియు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు సీనియర్ నాయకులు పొన్నం సదానందం ఇరుగురాళ్ల సంపత్ యువజన నాయకులు కందుల రమేష్, చిదురాల శివ, నాంసాని మహేష్, గసిరెడ్డి నాగరాజు, ముక్కెర మణికంఠ, ఆకుల సనత్, కలికోట రమణ చారి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బి టి రణదీవే స్ఫూర్తితో కార్మిక రాజ్య స్థాపన కై కృషి

### బీ టీ రణదివే వర్ధంతి కార్యక్రమం

### సిఐటీయు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార్ స్వామి

### ( చేరాలరవీందర్, మంథని ఆర్ సీ):



మంథని, ఏప్రిల్-06 ( నేటి శుభోదయ దినపత్రిక): మంథని పట్టణ కేంద్రం లోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో కామ్రేడ్ బీటీ రణదీవే వర్ధంతి కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.... భారత కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ బిటి రణదీవే స్వాతంత్ర పోరాటంలో పాల్గొంటూ కార్మిక కష్టజీవుల హక్కుల కోసం రాజిలెని పోరాటాలు నిర్వహించారని అన్నారు.ఈ దేశంలో కార్మిక సంఘాలకు కేంద్రబిందువుగా ఉన్న విప్లవకర ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ని స్థాపించడంలో కామ్రేడ్ రణదీవే ప్రముఖ పాత్ర వహించారని అన్నారు ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక సాధన కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించాలని అన్నారు ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఈ దేశంలో కార్మిక రాజ్య స్థాపన కోసం పోరాటాలను కొనసాగిస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సిపెల్లి రవీందర్, సహాయ కార్యదర్శి జి జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ,నాయకులు ఆర్ల సందీప్, జి.సురేష్, పాల్గొన్నారు

## పతంజలి యోగ సాధన కేంద్రం



నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:: ఆదివారం రోజు ఆదర్శనగర్ పతంజలి యోగా కేంద్రం నూతన కార్యవర్గాన్ని యోగా గురువు పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు బుచ్చన్న ప్రకటించడం జరిగింది. భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షులుగా పోల్కం గంగా కిషన్, పతంజలి యోగ సమితి అధ్యక్షులు రెబ్బ ఆనంద్, సహా ప్రభారీ కీర్తి అశోక్, యువ భారత్ అధ్యక్షులు పంచల్ యాదవ్, కిసాన్ సేవా సమితి అధ్యక్షులు కొక్కు శ్రీహరి, కార్యదర్శి జవహర్ లాల్, కోశాధికారి యెన్ను సుదర్శన్,మీడియా ఇంచార్జి సాయిబాబా, పతంజలి మహిళా అధ్యక్షురాలు యెన్ను గాయత్రి, సహా ప్రభారీ రెబ్బ అనురాధ.

## ఏపీకి వర్షసూచన.. మరో ఐదు రోజులు వానలే..



విశాఖపట్నం: తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో ఎండ దంచికొడుతోంది. అకాల వర్షాలు, పిడుగులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. దక్షిణ అండమాన్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం.. ద్రోణి ప్రభావంతో మరో ఐదు రోజుల పాటు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. మరోవైపు.. ఆది, సోమవారాల్లో కొన్నిచోట్ల పిడుగులు పడతాయని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు పెరుగుతాయని తెలిపారు. శనివారం కాకినాడ, అనకాపల్లి, శ్రీకాకుళం, పల్నాడు, బాపట్ల, గుంటూరు తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడ్డాయి. అత్యధికంగా రాత్రి 8 గంటల వరకు కాకినాడ జిల్లా వేలంకలో 56.25 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

# సినిమా చిత్రం

## విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో చరణ్ మాస్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నుంచి మరో మాస్ ప్యాకేజి రాబోతోందనే సంకేతాలను 'పెద్ది' ఫస్ట్ షాట్ టీజర్ స్పష్టంగా ఇస్తోంది. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి శ్రీరామనవమి సందర్భంగా విడుదలైన ఫస్ట్ షాట్ వీడియో ప్రేక్షకులను ఫుల్ ఎగ్జైట్ చేసింది. విలేజ్ అట్మాస్ఫియర్, బోల్డ్ మేకోవర్, స్పోర్ట్స్ యాంగిల్‌తో చరణ్ ఈసారి విభిన్నమైన స్టైల్‌లో కనిపించనున్నాడు. / టీజర్ ప్రారంభం నుంచి చివరి వరకూ గ్రామీణ నేపథ్యంలో రామ్ చరణ్ క్యారెక్టరైజేషన్ అద్భుతంగా ప్రెజెంట్ చేశారు. బియ్యపు పొలాల్లో పరుగులు తీస్తూ, క్రికెట్ మైదానంలో బంతిని స్టైలిష్‌గా ఔట్ ఆఫ్ ది పార్క్ కొడుతూ కనిపించే చరణ్ లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కళ్లలో పొగరు, చేతుల్లో పవరుతో చరణ్ పాత్రకు జీవం పోశాడని చెప్పాలి. బుచ్చిబాబు సనా ఈ చిత్రాన్ని ప్రతీ ఫ్రేమ్ ఓ పెయింటింగ్‌లా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ నటనలో బాడీ లాంగ్వేజ్, ఎనర్జీ, స్పోర్ట్స్ యాంగిల్ అన్నీ పర్‌ఫెక్ట్‌గా ఉండేలా డిజైన్ చేసినట్టు టీజర్ చూస్తే అర్థమవుతోంది. క్రికెట్ నేపథ్యం ఉన్న కథలో చరణ్ ఓ క్లాస్ అండ్ మాస్ పర్‌ఫార్మెన్స్ అందించనున్నాడన్న ఆశలు టీజర్ తో పెరిగిపోయాయి. విజువల్స్ పరంగా ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి రత్నవేలు సినిమాటోగ్రఫీ, ఏఆర్ రెహమాన్ మ్యూజిక్. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇప్పటికే వైరల్ అవుతుండగా, టెక్నికల్ టీమ్ ప్రతి విజువల్‌ని ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌లో అందించేందుకు శ్రమిస్తోంది. బిగ్ స్క్రీన్ ఎక్స్‌పీరియెన్స్‌కు ఇది ఓ విజువల్ ట్రీట్‌గా నిలవనుంది. ముఖ్యంగా టీజర్ లోని లాస్ట్ షాట్ కిర్రాక్ అనేలా ఉంది. ఈ చిత్రంలో జాన్వి కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకట సతీష్ కిలారు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ప్రెజెంట్ చేస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా 2026 మార్చి 27 ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఒటమిని ఒప్పుకోని ఓ విలేజ్ యూత్ కథగా ముందుకు సాగుతున్న "పెద్ది" సినిమా టీజర్‌తోనే భారీ హైప్ క్రియేట్ చేసింది. చరణ్ కొత్త లుక్, ఫిజికల్ ట్రాన్స్‌ఫార్మేషన్, స్పోర్ట్స్ యాంగిల్.. ఇలాంటి అంశాలతో ఇది మాస్, క్లాస్, క్రేజీ కాంబినేషన్‌తో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ అనిపిస్తోంది. చూస్తుంటే పెద్ది ఏదో వండర్ క్రియేట్ చేసేలా ఉన్నా డని అని పిస్తోంది.

## పుష్ప 3 కోసం ఇద్దరు యువ హీరోలా.. సెట్టయితే డబుల్ కిక్!

పాన్ ఇండియా స్థాయిలో సంచలన విజయం సాధించిన 'పుష్ప 2: ది రూల్' తర్వాత ఇప్పుడు అందరి దృష్టి 'పుష్ప 3'పైనే ఉంది. బన్నీ నటనతో పాటు సుకుమార్ మేకింగ్ మాస్ ఆడియెన్స్ ను ఒక రేంజ్ లో ఊపేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ఫ్రాంచైజీ మూడో భాగం మరో లెవెల్ కు తీసుకెళ్తుందని ఇదివరకే మేకర్స్ హింట్ ఇచ్చారు. కాగా ఈ సినిమా ఇంకా పట్టాలెక్కకముందే.. సీక్రెట్ లైన్ లీకయ్యిందంటూ సోషల్ మీడియాలో ఓ బజ్ బలంగా చక్కర్లు కొడుతోంది. / తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. పుష్ప 3లో ఈసారి డబుల్ విలనిజం ఉండనుందని చెబుతున్నారు. సుకుమార్ ఈసారి కథను మరింత డార్క్‌గా, ఇంటెన్స్‌గా రాసుకుంటున్నాడట. ఇప్పటివరకు ఫహద్ ఫాజిల్ నటించిన భన్వర్‌సింగ్ షెఖావత్ పాత్రే విలన్‌గా నిలిచినప్పటికీ, ఈసారి కథలో మరో ఇద్దరు కీలక విలన్లు వచ్చేలా ప్లాన్ చేస్తున్నారట. అది కూడా యువ హీరోలు రంగంలోకి దింపే అవకాశం ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ముందుగానే విజయ్ దేవరకొండ పేరు వైరల్ అయ్యింది. ఇక ఇప్పుడు నాని పేరు వైరల్ గా మారింది. బన్నీ, విజయ్ మధ్య మంచి అనుబంధం ఉంది.. గతంలో ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో కలిసి నటించారు.

ఇక స్క్రీన్‌పైనే వారిద్దరూ విరుద్ధ పాత్రల్లో తలపడితే కచ్చితంగా విజువల్ ట్రీట్ ఉంటుందని అభిమానుల అభిప్రాయం. ఇప్పటికే 'విలనిజం' తాలూకు ఎటిట్యూడ్‌ను 'వి', 'దసరా' సినిమాల్లో నాని బాగా చూపించాడు. అలాంటి నాని, మాస్ ఆరాధ్యుడిగా బన్నీకి ఎదురుగా వస్తే.. అది ఓ కొత్త యాంగిల్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారట. ఇక విజయ్ దేవరకొండ కూడా గతంలో 'అర్జున్ రెడ్డి' నుంచి తన స్టైల్ యాటిట్యూడ్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. ఈ ఇద్దరు హీరోలు విలన్లుగా వస్తే మాత్రం... పుష్ప 3 రేంజ్ మామూలుగా ఉండదని టాక్. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం సుకుమార్, రామ్ చరణ్ తో **RC17** సినిమా స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు. ఇక అల్లు అర్జున్ మరోవైపు త్రివిక్రమ్, అట్లీ, సందీప్ రెడ్డి వంగా సినిమాలతో లైనప్ బిజీగా ఉంది. వీటి తర్వాతే 'పుష్ప 3' సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది.

అయితే మైత్రి మూవీ మేకర్స్ మాత్రం ఇప్పటికే 2028లో సినిమా విడుదలకు ప్లాన్ చేస్తున్నట్లు సంకేతాలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న హైప్‌తో పాటు, ఈ లీక్ లైన్‌తోనే సోషల్ మీడియాలో పుష్ప 3కి సంబంధించి బలమైన అంచనాలు ఏర్పడ్డాయి. నిజంగానే విజయ్ దేవరకొండ, నాని లాంటి స్టార్ హీరోలు ఈ సినిమాలో విలన్ పాత్రల్లో కనిపిస్తే.. అది తెలుగు సినిమాకు మరో బిగ్ లెవెల్ మూవీ అవ్వడం పక్కా. మరి ఈ బజ్ ఎంతవరకు నిజమవుతుందో, అధికారిక ప్రకటన కోసం కొంతకాలం వేచి చూడాల్సిందే.




## జగతి మేడం కొత్త ఫోటోలు చూశారా!

తెలుగు బుల్లి తెర ప్రేక్షకులను గుప్పెడంత మనసు సీరియల్‌తో అలరించిన నటి జ్యోతి రాయ్. కర్ణాటకలోని మడికేరిలో 1994లో జన్మించిన జ్యోతి రాయ్ బుల్లి తెరపై స్టార్ హీరోయిన్ స్థాయిలో గుర్తింపు దక్కించుకుంది. కన్నడ, తెలుగు సీరియల్స్‌తో ప్రేక్షకులకు చేరువ అయిన ఈమె సినిమాల్లోనూ నటించడం ద్వారా ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ అయింది. తెలుగులో ఈమె నటించిన గుప్పెడంత మనసు సీరియల్‌లో జగతి పాత్రలో నటించడం ద్వారా బాగా పాపులర్ అయింది. తెలుగు బుల్లి తెరపై ఈమె ఎంట్రీ నేపథ్యంలో తక్కువ సమయంలోనే ఎక్కువ గుర్తింపు దక్కించుకుంది. ఆ తర్వాత పలు టీవీ షోల్లోనూ కనిపించింది. సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా ఫోటోలు షేర్ చేసే ఈమె హీరోయిన్స్ స్థాయిలో గుర్తింపు దక్కించుకున్నారు.



ఆరు లక్షలకు పైగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ బుల్లి తెర నటి సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసిన ప్రతిసారి జనాలు షాక్ అవుతూనే ఉంటారు. సీరియల్స్‌లో ఆంటీలా కనిపించే ఈమె ఇక్కడ మాత్రం ఇలా ఎలా కనిపిస్తుందని పలువురు కామెంట్ చేస్తూ ఉంటారు. ఎక్కువగా స్కిన్ షో చేసే ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతూ ఉంటుంది. కన్నడంలో ఈమెకు దక్కిన గుర్తింపుకు ఏమాత్రం తగ్గకుండా తెలుగులోనూ ఈమెకు భారీ ఎత్తున ఫాలోయింగ్ సొంతం అయింది. అందుకే సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమెకు మంచి ఫాలోయింగ్ ఉంది. అమ్మ పాత్రలో నటించిన ఈమె సోషల్ మీడియాలో అమ్మాయిగా కనిపించడం మనం రెగ్యులర్‌గా చూస్తూనే ఉంటాం. ఎప్పుడూ మోడ్రన్ డ్రెస్‌ల్లో చూపు తిప్పుకోనివ్వని ఈమె ఈసారి మాత్రం చాలా సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లో కనిపించింది. చీర కట్టులో ఈమె కనిపించిన తీరుకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. సాధారణంగా సెలబ్రెటీలు ఇలాంటి ఔట్ ఫిట్స్‌లో తక్కువగా కనిపిస్తూ ఉంటారు. చీర కట్టులో కనిపిస్తే చాలా స్పెషల్‌గా ఈమె కనిపిస్తుంది. ప్లేన్ చీర కట్టులో ఈమెను చూసి నెటిజన్స్ వావ్ అంటున్నారు. చీర కట్టులోనూ జగతి మేడం సూపర్ అంటూ కామెంట్ చేస్తున్నారు. సీరియల్‌లో ఈమెను చూడగానే చేతులు ఎత్తి దండం పెట్టాలి అనిపించేంత హుందాగా ఉంటారనే టాక్ దక్కించుకున్నారు. అలాంటి ఈమె సోషల్ మీడియాలో ఆ మధ్య రెచ్చి పోయి వర్కౌట్ వీడియోలు, ఫోటోలు షేర్ చేశారు. అంతే కాకుండా స్కిన్ షో ఫోటోలు షేర్ చేయడం ద్వారా హీరోయిన్‌గానూ ఆఫర్లు వచ్చాయి. ఒక సినిమాలో నటించడంతో పాటు వెబ్ సిరీస్‌లోనూ ఈమెకు ఆఫర్లు వచ్చాయి. తెలుగులో ఈమెను వెండి తెరపై చూడాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.





## బ్యాంకాక్ కొండలు కోనల్లో యువనటి గట్స్



పచ్చని ప్రకృతిని ఆస్వాధించే మనసుండాలే కానీ ఈ ప్రపంచంలో ఎగ్జోటిక్ లొకేషన్లకు కొదవేమీ లేదు. అందునా బ్యాంకాక్ అడవుల్లో సుదూర తీరాన పచ్చందాలను తనివి తీరా ఆస్వాధించి తీరాల్సిందే. అక్కడ కొండలు కోనలు గుట్టలు నదీ సముద్ర జలాల్లో విహరిస్తే కలిగే మజానే వేరు! ప్రస్తుతం అలాంటి అద్భుతమైన విహారయాత్రను ఆస్వాధిస్తోంది మెహ్రీన్ ఫీర్జదా. / తాజాగా కొండల మధ్య పచ్చని జలాల్లో బోట్ షికార్ చేస్తూ కనిపించింది. ఎత్తైన పర్వతాల నడుమ పచ్చని నీడ ఆ నది నీటిలో ప్రతిబింబిస్తోంది. అలాంటి చోట మెహ్రీన్ తనను తాను మర్చిపోయి ఇదిగో ఇలా ఫోజులిచ్చింది. హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో థై అందాలను కూడా ప్రదర్శిస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం మెహ్రీన్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. చేతిలో సినిమాల్లేవ్. కావాల్సినంత తీరిక సమయం ఉంది. దానిని ఇలా సద్వినియోగం చేస్తోందంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఏదైనా ట్రావెల్ మ్యాగజైన్ షూట్ కోసం అక్కడికి వెళ్లిందా? అని కూడా సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు ఇలియానా ఫిజీ దీవికి ఇదే తరహాలో ప్రచారం కల్పించింది. ఇప్పుడు మెహ్రీన్ బ్యాంకాక్ అందాలను ప్రమోట్ చేయబోతోందా? అంటూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ అన్నిటికీ మెహ్రీన్ స్వయంగా స్పందించాల్సి ఉంటుంది. ఎఫ్ 2 ఫ్రాంఛైజీ సినిమాల తర్వాత మెహ్రీన్ కి సరైన ఆఫర్ లేదు. మునుముందు ప్రయత్న లోపం లేకుండా ఏదైనా మాయాజాలం సృష్టిస్తుందేమో చూడాలి.

## పాన్ ఇండియా స్టార్ నేల విడిచి సాము?



డార్లింగ్ ప్రభాస్ నెక్ట్స్ ఏంటి? అనేది సందిగ్ధంలో ఉంది. మారుతి దర్శకత్వం వహించిన 'రాజా సాబ్' త్వరలో విడుదలకు రావాల్సి ఉన్నా ఆలస్యమైంది. ఈ సినిమాకి సంబంధించిన తదుపరి అప్ డేట్ ఎప్పుడొస్తుందో సరైన స్పష్టత లేదు. ఈ సినిమాతో పాటు హను రాఘవపూడితో ఫౌజీ చిత్రీకరణను వేగంగా పూర్తి చేస్తున్నాడు. అలాగే 'సలార్ 2' పైనా ప్రభాస్ ఫోకస్ చేసాడు. 'సలార్ 2'ని హోంబలే సంస్థ అధికారికంగా ప్రకటించినా, ఆ తర్వాత యాక్షన్ సీక్వెన్సులు తెరకెక్కించారని కథనాలొచ్చాయి. కానీ లేటెస్ట్ అప్ డేట్ లేక అభిమానులు నిరాశగా ఉన్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సీక్వెల్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కనుందని హోంబలే సంస్థ వెల్లడించింది. ఇప్పుడు ఈ రెండు సినిమాల రిలీజ్ తేదీలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఏప్రిల్ లో రావాల్సిన 'రాజాసాబ్' అంతకంతకు ఆలస్యమవ్వడంపై అభిమానులు అసంతృప్తిగా ఉన్నారు. సందీప్ వంగాతో 'స్పిరిట్' ఈ ఏడాది చివరిలో ప్రారంభమవుతుందని ఇంతకుముందే కథనాలొచ్చాయి. అయితే ఇది 'కల్కి 2' కంటే ముందే సెట్స్ పైకి వెళుతుందా? లేదా! అన్నది ఇప్పటికి సస్పెన్స్. తాజాగా తిరుమలేశుని దర్శనం అనంతరం దర్శకుడు నాగ్ అశ్విన్ కల్కి 2898ఏడి సీక్వెల్ గురించి వ్యాఖ్యానించారు. కల్కి 2 ఇప్పుడే ప్రారంభం కాదు. ప్రస్తుతం స్క్రిప్టు పనులు సాగుతున్నాయి. బౌండ్ స్క్రిప్ట్ సిద్ధమవ్వడానికి ఎంత సమయం పడుతుంది? అనేదానిని బట్టి ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళుతుందని తెలిపారు. ఏడాది చివరి నాటికి ప్రారంభించే ఆలోచన ఉందని అన్నారు. అయితే సందీప్ వంగా స్పిరిట్ బౌండ్ స్క్రిప్ట్ ని రెడీ చేసాడా లేదా? అతడి తదుపరి ప్రాజెక్ట్ కి సంబంధించిన పని ఎంతవరకూ వచ్చింది? అనేదానిపైనా సరైన స్పష్టత రావాల్సి ఉంది. రేసులో సందీప్ వంగా ముందున్నాడా? నాగ్ అశ్విన్ ముందున్నాడా? అన్నది తేలాల్సి ఉంది. ఈ మధ్యలో ఫౌజీ చిత్రీకరణను వేగంగా పూర్తి చేసేందుకు హను రాఘవపూడి ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత కూడా ప్రభాస్ ని లాక్ చేయాలని అతడు గట్టి ప్లాన్ తో ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. రాజాసాబ్, ఫౌజీ, సలార్ 2, కల్కి 2898 ఏడి, స్పిరిట్, కన్నప్పలో అతిథి పాత్ర, హనుతో మరో మూవీ.. ఈ లైనప్ చూస్తుంటే ప్రభాస్ ఐదేళ్లు బ్లాక్ అయిపోయాడని అర్థమవుతోంది. కానీ అతడి నుంచి ఒక్కో సినిమా రిలీజ్ కావడానికి ఏళ్ల తరబడి సమయం పడుతోంది. దీంతో అభిమానులు చాలా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ ఒకేసారి అరడజను పాన్ ఇండియన్ ప్రాజెక్టులను డీల్ చేస్తూ ఒత్తిడిని అనుభవిస్తున్నాడా? అతడు నేల విడిచి సాము చేస్తున్నాడా? అనే సందిగ్ధతను అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

# అప్పుడు సెహ్వాగ్.. ఇప్పుడు అక్షర్




ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈ సీజన్‌లో ఆ జట్టు ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో గెలిచి ఏకైక అజేయ జట్టుగా నిలిచింది. గడిచిన 16 సీజన్లలో ఢిల్లీ ఆడిన తొలి మూడు మ్యాచ్‌లు గెలవడం ఇదే తొలిసారి. 2009 సీజన్‌లో ఆ జట్టు వీరేంద్ర సెహ్వాగ్ నేతృత్వంలో వరుసగా తొలి మూడు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించింది. తాజాగా సెహ్వాగ్ రికార్డును అక్షర్ సమం చేశాడు. ఈ సీజన్‌తోనే ఢిల్లీ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన అక్షర్ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో తన జట్టుకు తిరుగులేని విజయాలను అందించాడు. 15 ఏళ్ల తర్వాత ఢిల్లీ చెన్నై సూపర్ కింగ్స్‌ను వారి అడ్డాలో (చెపాక్ స్టేడియం) ఓడించింది. ఢిల్లీ ఫ్రాంచైజీ చరిత్రలో అక్షర్‌కు ముందు సెహ్వాగ్ (2008), గంభీర్ (2010) మాత్రమే సీఎస్‌కేను వారి సొంత మైదానంలో ఓడించారు. నిన్న (ఏప్రిల్ 5) మధ్యాహ్నం చెపాక్‌లో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ సీఎస్‌కేను 25 పరుగుల తేడాతో ఓడించింది.కేఎల్ రాహుల్ బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీతో ఢిల్లీ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఛేదనలో సీఎస్‌కే తడబడింది. ఢిల్లీ నిర్దేశించిన 184 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక చతికిలబడింది. ధోని జిడ్డు బ్యాటింగ్‌తో (26 బంతుల్లో 30బీ ఫోర్, సిక్స్) సీఎస్‌కే విజయావకాశలను దెబ్బ తీశాడు. మరో ఎండ్‌లో త్రీడి ప్లేయర్ విజయ్ శంకర్ (54 బంతుల్లో 69 నాటౌట్‌బీ 5 ఫోర్లు, సిక్స్) కూడా నిదానంగా ఆడి సీఎస్‌కే పరాజయానికి కారకుడయ్యాడు. ఢిల్లీ బ్యాటర్లలో జేక్ ఫ్రేజర్ డకౌట్ కాగా.. అభిషేక్ పోరెల్ 33, అక్షర్ పటేల్ 21, సమీర్ రిజ్వి 20, ట్రిస్టన్ స్టబ్స్ 24 (నాటౌట్), అశోతోష్ శర్మ 1, విప్రాజ్ నిగమ్ 1 (నాటౌట్) పరుగులు చేశారు.సీఎస్‌కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ పొదుపుగా బౌలింగ్ చేసి 2 వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీశ పతిరణ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సీఎస్‌కే 74 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి ఓటమి బాటలో నడిచింది. ఈ దశలో విజయ్ శంకర్, ధోని గెలుపు ప్రయత్నాలు ఏమాత్రం చేయకుండా వికెట్ కాపాడుకునే పని పడ్డారు. ధోని ఏకంగా 18 బంతుల తర్వాత తన తొలి సిక్సర్‌ను కొట్టాడు. విజయ్ శంకర్ ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లోనే అతి నిదానమైన హాఫ్ సెంచరీ (43 బంతుల్లో) చేశాడు. చివర్లో విజయ్ శంకర్ ధాటిగా ఆడే ప్రయత్నం చేసినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ మ్యాచ్‌లో చెత్తగా ఆడిన ధోనిని సొంత అభిమానులు సైతం విసుక్కున్నారు. ధోని ఇక తప్పుకోవడం మంచిదని అభిప్రాయపడుతున్నారు. ఢిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ (4-0-27-1), విప్రాజ్ నిగమ్ (4-0-27-2) అద్భుతంగా బౌలింగ్ చేశారు. ముకేశ్ కుమార్, కుల్దీప్ తలో వికెట్ తీసి పర్వాలేదనిపించారు. సీఎస్‌కే బ్యాటర్లలో రచిన్ రవీంద్ర 3, డెవాన్ కాన్వే 13, రుతురాజ్ 5, శివమ్ దూబే 18, రవీంద్ర జడేజా 2 పరుగులు చేశారు. ఈ ఓటమితో సీఎస్‌కే ఖాతాలో హ్యాట్రిక్ పరాజయాలు చేరాయి. తమ తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై గెలుపొందిన ఈ జట్టు ఆతర్వాత వరుసగా ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ చేతుల్లో ఓడింది. మరోవైపు అక్షర్ నేతృత్వంలోని ఢిల్లీ వరుసగా లక్నో, సన్‌రైజర్స్, సీఎస్‌కేపై విజయాలు సాధించింది. ఢిల్లీ తమ తదుపరి మ్యాచ్‌లో ఆర్సీబీతో (ఏప్రిల్ 10) తలపడనుండగా.. సీఎస్‌కే పంజాబ్ కింగ్స్‌ను (ఏప్రిల్ 8) ఢీకొట్టనుంది.

# ముంబై ఇండియన్స్‌కు శుభవార్త.. సింహం గర్జించేందుకు సిద్ధమైంది..!



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఫైవ్ టైమ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఈ సీజన్‌లో ఆ జట్టు ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌ల్లో మూడు పరాజయాలు ఎదుర్కొని పాయింట్ల పట్టికలో చివరి నుంచి మూడో స్థానంలో ఉంది. ముంబై ఏప్రిల్ 7న జరిగే తమ తదుపరి మ్యాచ్‌లో ఇన్ ఫామ్ ఆర్సీబీని ఢీకొంటుంది. ఈ మ్యాచ్‌కు ముందు ఆ జట్టుకు శుభవార్త తెలిసింది. గాయం కారణంగా గత కొంతకాలంగా ఆట?కు దూరంగా ఉన్న స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా జట్టులో చేరాడు. ఈ విషయాన్ని ముంబై ఇండియన్స్ తమ అధికారిక సోషల్‌మీడియా ఖాతాల ద్వారా వెల్లడించింది. బుమ్రా ఐపీఎల్ జర్నీకి సంబంధించిన ఓ వీడియోను పోస్ట్ చేసి సింహం గర్జించేందుకు సిద్ధంగా ఉందని క్యాప్షన్ జోడించింది. ఈ వీడియోలో బుమ్రా భార్య సంజనా తమ కొడుకు అంగద్‌కు తండ్రి ఐపీఎల్ ప్రస్తానాన్ని వివరిస్తుంది. 2013లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన బుమ్రా నాటి నుంచి ముంబై సాధించిన అనేక విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. బుమ్రా ముంబై ఇండియన్స్ తరఫున 133 మ్యాచ్‌లు ఆడి 165 వికెట్లు తీశాడు. బుమ్రా ఈ ఏడాది ఆరంభంలో సిడ్నీలో జరిగిన చివరి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్ట్ సందర్భంగా గాయపడ్డాడు (వెన్ను సమస్య). ఫలితంగా అతను భారత్ ఛాంపియన్‌గా నిలిచిన ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమ్యాడు. గాయానికి సంబంధించి శస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత బుమ్రా దాదాపు రెండు నెలల పాటు ఆటకు దూరంగా ఉన్నాడు. ఇటీవలే అతను బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిపోర్ట్ చేశాడు. కొన్ని రోజులు అక్కడ రీహ్యాబ్‌లో ఉండిన బుమ్రా.. తాజాగా ముంబై ఇండియన్స్ క్యాంప్‌లో చేరాడు. బుమ్రా జట్టులో చేరినా ఏప్రిల్ 7న ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌కు అందుబాటులో ఉండడని తెలుస్తుంది. బుమ్రా విషయంలో రిస్క్ తీసుకోలేమని చెబుతున్న బీసీసీఐ మరికొన్ని రోజులు అతన్ని అబ్జర్వేషన్‌లోనే ఉంచాలని భావిస్తుంది. ఏప్రిల్ 13న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. బుమ్రాను ముంబై ఇండియన్స్ ఈ సీజన్ మెగా వేలానికి ముందు రూ. 18 కోట్లకు రీటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో బుమ్రా లేని లోటు ముంబై ఇండియన్స్‌లో కొట్టొచ్చినట్లు కనిపించింది. యువ బౌలర్లు విఘ్నేశ్ పుతుర్, అశ్వనీ కుమార్ సత్తా చాటినా బుమ్రా స్థాయిలో ప్రభావం చూపలేకపోయారు. సీనియర్ పేసర్లు ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ కూడా తమ సామర్థ్యం మేరకు రాణించలేకపోయారు. నిన్న లక్నోతో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా బంతితో సత్తా చాటినా (4-0-36-5) ముంబై ఇండియన్స్‌ను గెలిపించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో ముంబై వేగంగా పరుగులు సాధించలేక 12 పరుగుల తేడాతో ఓడింది. హార్దిక్ పాండ్యా చివరి వరకు క్రీజ్‌లో ఉన్నా ముంబైని గెలిపించలేకపోయాడు. చివరి ఓవర్లో సాంట్నర్‌కు స్ట్రయిక్ ఇవ్వకుండా హార్దిక్ ఓవరాక్షన్ చేశాడు. స్ట్రయిక్ అట్టిపెట్టుకుని అతనైనా పరుగులు రాబట్టాడా అంటే అదీ లేదు. వరుసగా రెండు డాట్ బాల్స్ చేసి ముంబై ఓటమిని ఖరారు చేశాడు. బుమ్రా రాకతోనైనా ముంబై ఫేట్ మారుతుందేమో చూడాలి. లక్నోతో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ కూడా ఆడలేదు. గాయం కారణంగా హిట్‌మ్యాన్ ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు.

# ఇషా సింగ్ రజత గురి

## సిఫ్ట్ కౌర్‌కు స్వర్ణం
## మనూ భాకర్ విఫలం
## ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్

బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా): హైదరాబాద్ యువ షూటర్ ఇషా సింగ్ ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో రజత పతకంతో మెరిసింది. శనివారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో ఇషా సింగ్ వెండి వెలుగులు విరజిమ్మింది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో ఇషా సింగ్ 35 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. చైనా షూటర్లు సున్ యుజీ 28 పాయింట్లతో స్వర్ణం గెలుచుకోగా... ఫెంగ్ జియాన్ 30 పాయింట్లతో కాంస్యం కైవసం చేసుకుంది. ఇదే విభాగంలో పోటీపడిన భారత మరో షూటర్, 'డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్' మనూ భాకర్ 24 పాయింట్లతో ఆరో స్థానానికి పరిమితమైంది. అంతకుముందు క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో మనూ భాకర్ 585 పాయింట్లు సాధించి మూడో స్థానంతో, ఇషా సింగ్ 579 పాయింట్లతో తొమ్మిదో స్థానంతో ఫైనల్‌కు అర్హత సాధించారు.




మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్‌లో భారత షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా పసిడి పతకం కైవసం చేసుకుంది. దీంతో సీజన్ ప్రారంభ ప్రపంచకప్ ఈవెంట్‌లో భారత్ ఖాతాలో తొలి పసిడి పతకం చేరింది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో 23 ఏళ్ల సిఫ్ట్ కౌర్ 458.6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అనిట మంగోల్డ్ (జర్మనీబీ 455.3 పాయింట్లు), అరినా అటుఖోవా (కజకిస్తాన్‌బీ 445.9 పాయింట్లు) వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించారు. ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో స్విఫ్ట్ కౌర్‌కు ఇదే తొలి పతకం మొత్తం 45 షాట్ల పాటు జరిగిన ఫైనల్లో తొలి 15 షాట్లు ముగిసిన అనంతరం జర్మనీ షూటర్ అనిట మంగోల్డ్ కంటే... 7.2 పాయింట్లు వెనుకబడిన సిఫ్ట్ కౌర్ ఆ తర్వాత అదరగొట్టింది. నీలింగ్ పొజిషన్‌లో సరైన గురి పెట్టలేకపోయిన భారత షూటర్... ఆ తర్వాత ప్రోన్, స్టాండింగ్ పొజిషన్లలో సత్తాచాటింది. అంతకుముందు క్వాలిఫయింగ్ రౌండ్‌లో సిఫ్ట్ కౌర్ 590 పాయింట్లు సాధించి ఫైనల్‌కు అర్హత సాధించింది.

## హోం గ్రౌండ్‌లో చిత్తు చిత్తుగా ఓడిన సీఎస్కే..

# ఓటమికి ధోనీ కారణమా?

: ఢిల్లీ క్యాపిటల్స్.. చెన్నై సూపర్ కింగ్స్‌ను 25 పరుగుల తేడాతో ఓడించింది. IPL 2025లో ఢిల్లీ విజయ హ్యాట్రిక్ సాధించగా, CSK వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. చెపాక్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ మొదట ఆడి 183 పరుగులు చేసింది. దానికి బదులుగా చెన్నై జట్టు 158 పరుగులకే ఆలౌట్ అయింది. విజయ్ శంకర్ 69 పరుగులతో అర్ధసెంచరీ సాధించినప్పటికీ.. అతని నీరసమైన స్ట్రైక్ రేట్ చెన్నై జట్టుకు భారీ నష్టం కలిగించింది.

విజయ్ శంకర్ స్ట్రైక్ రేట్ CSK ఓటమికి ప్రధాన కారణం?

చెన్నై సూపర్ కింగ్స్‌కు 184 పరుగుల లక్ష్యం లభించింది. దానికి బదులుగా హోం గ్రౌండ్‌లో ఆడిన CSK ఆరంభం చాలా దారుణంగా ఉంది. రచిన్ రవీంద్ర 3 పరుగులు, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 5 పరుగులు, డెవాన్ కాన్వే 13 పరుగులతో ఔటయ్యారు. చెన్నై 41 పరుగుల వద్ద 3 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితిలో నాల్గవ స్థానంలో ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అతను 69 పరుగుల ఇన్నింగ్స్ ఆడినప్పటికీ అతని స్ట్రైక్ రేట్ కేవలం 127.78గా నమోదైంది. 184 పరుగుల భారీ లక్ష్యం ఉన్నప్పుడు విజయ్ శంకర్ వేగంగా బ్యాటింగ్ చేయాల్సి ఉండగా, అతను తన ఫిఫ్టీని పూర్తి చేయడానికే 43 బంతులు తీసుకున్నాడు. చివరి 5 ఓవర్లలో చెన్నైకి గెలవడానికి 78 పరుగులు అవసరమయ్యాయి. శంకర్ సెట్ అయి ఉన్నందున పెద్ద షాట్లు ఆడగల సామర్థ్యం ఉన్నప్పటికీ డెత్ ఓవర్లలో అతను బంతిని సరిగ్గా టైమ్ చేయలేకపోయాడు.

### ఢిల్లీ హ్యాట్రిక్ సాధించింది

ఢిల్లీ క్యాపిటల్స్ చెన్నై సూపర్ కింగ్స్‌ను వారి సొంత గడ్డపై ఓడించి CSK 2025లో విజయ హ్యాట్రిక్ నమోదు చేసింది. ఢిల్లీ ఇంతకుముందు లక్నో సూపర్ జెయింట్స్‌ను 1 వికెట్‌తో, సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 7 వికెట్లతో ఓడించి, ఇప్పుడు CSK ను 25 పరుగుల తేడాతో చిత్తు చేసింది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ %ఖూా% 2025ను ముంబై ఇండియన్స్‌పై 4 వికెట్ల విజయంతో ప్రారంభించినప్పటికీ.. ఆ తర్వాత RCB, రాజస్థాన్ రాయల్స్, ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓటములు చవిచూసింది. ఈ మ్యాచ్‌లో ఎంఎస్ ధోనీ 11వ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చాడు. అతను 26 బంతుల్లో 30 పరుగులు (నాటౌట్) చేశాడు. ఇందులో ఒక ఫోర్, ఒక సిక్స్ మాత్రమే ఉన్నాయి. ధోనీ ఆటతో చెన్నైకి గుర్తుండిపోయే విజయాన్ని అందిస్తాడని అందరూ ఆశించారు. కానీ అతని 115.38 స్ట్రైక్ రేట్ కూడా చెన్నై ఓటమికి పెద్ద కారణమైంది.




# తీరు మారని ఎస్‌ఆర్‌హెచ్..

# వరుసగా నాలుగో ఓటమి




ఐపీఎల్-2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటముల పరంపర కొనసాగుతోంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఉప్పల్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఎస్‌ఆర్‌హెచ్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ సన్‌రైజర్స్ విఫలమైంది.

తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్‌ఆర్‌హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. గుజరాత్ బౌలర్ల దాటికి ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటర్లు విల్లవిల్లాడారు. మహ్మద్ సిరాజ్ ఆదిలోనే హెడ్, అభిషేక్‌ను ఔట్ చేసి సన్‌రైజర్స్‌ను దెబ్బతీశాడు. సిరాజ్ తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.

అతడితో పాటు ప్రసిద్ధ్ కృష్ణ, సాయికిషోర్ తలా రెండు వికెట్లు సాధించారు. ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటర్లలో నితీష్ కుమార్ రెడ్డి(31) టాప్ స్కోరర్‌గా నిలవగా.. క్లాసెన్(27),కమ్మిన్స్(22) రాణించారు.




గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్..

అనంతరం 153 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 16.4 ఓవర్లలో ఊదిపడేసింది. గుజరాత్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖరి వరకు ఆజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. గిల్ (43 బంతుల్లో 9 ఫోర్లతో 61 నాటౌట్) టాప్ స్కోరర్‌గా నిలవగా.. వాషింగ్టన్ సుందర్(49), రూథర్ ఫర్డ్(35 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఎస్‌ఆర్‌హెచ్ బౌలర్లలో షమీ రెండ వికెట్లు పడగొట్టగా.. కమ్మిన్స్ ఓ వికెట్ సాధించారు. ఈ ఓటమితో ఎస్‌ఆర్‌హెచ్ పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానానికి పడిపోయింది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620